తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం





సంపుటి :02, సంచిక : 344 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం మార్చి 23, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



- ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు
- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి
- చెన్నై సమావేశంలో సిఎం రేవంత్ విమర్శలు

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

**చెన్నై,22(తెలుగు వెలుగు):** డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డీ డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల

వివరాలు 2లో

# ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

- 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసిన డీజీజీఐ
- రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి



**న్యూఢిల్లీ,22(తెలుగు వెలుగు):** ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడు తూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధ మైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశామని తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న

వివరాలు 2లో

# కాంగ్రెస్ కూడా ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారింది

- కాంగ్రెస్, బిఆరెస్ ఒకే తాను ముక్కలు
- డీలిమిటేషన్ అఖిలపక్ష సమావేశంపై ఎంపీ ఈటల స్పందన



**హైదరాబాద్,22(తెలుగు వెలుగు):** జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ కూడా ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారిందని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ మీద ఇప్పటివరకు కేంద్రం ఎలాంటి ప్రకటన చేయకుండానే ప్రతిపక్షాల రాద్ధంతం సరికాదని అన్నారు. తమిళనాడులో శనివారం జరిగిన డీలిమిటేషన్ అఖిలపక్ష సమావేశంపై ఎంపీ ఈటల స్పందించారు. జనాభా నియంత్రణ చేసిన దక్షిణ భారతదేశ రాష్ట్రాలను ప్రోత్సహించే విధంగా నిర్ణయాలు ఉంటాయి తప్ప, నిరుత్సాహపరిచే విధంగా ఉండవని ఈటల పేర్కొన్నారు.కాంగ్రెస్, బిఆరెస్ రెండూ ఒకే తాను ముక్కలని, అధికారం కోసం అర్రులు చాచే వాళ్లని మండిపడ్డారు. బీజేపీ ప్రజల కోసం ఆలోచన చేస్తే వీళ్లు సొంత ప్రయోజనాల కోసం ఆలోచన చేస్తారని విమర్శించారు. ఎలాంటి నిర్ణయం

వివరాలు 2లో



## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సిఎం
- రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

# సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తాం: కేసీఆర్



**హైదరాబాద్,22(తెలుగు వెలుగు):** రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్‌ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు కేసీఆర్. 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మసాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. ఇవాళ మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు.

వివరాలు 2లో



# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : మాజీ మంత్రి కేటీఆర్

# మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

- తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం
- ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు



**న్యూఢిల్లీ,22(తెలుగు వెలుగు):** మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా

వివరాలు 2లో

# హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు

- వరివేస్తే ఉరే అని కెసిఆర్ అనలేదా
- పాడికౌశిక్ రెడ్డికి ఘాటు సమాధానం ఇచ్చిన సీతక్క



# భారీ వడగళ్ల వర్షంతో జలమయం



ఆదివారం, 23 మార్చి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

(మొదటి పేజీ తరువాయి)

సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించామని తెలియచేసింది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక శాఖ హెచ్చరించింది.

# భారీ వడగళ్ల వర్షంతో జలమయం



**వికారాబాద్,22(తెలుగు వెలుగు):** వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మోమిన్‌పేట, నవాబుపేట మండలాల్లో వడగండ్ల వాన కురిసింది. దీనికి తోడు ఈదురు గాలులు వీయడంతో నవపేట మండలం చిట్టిగిద్ద గ్రామ సమీపంలో భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో వడగండ్ల వర్షం కురిసింది. సాయంత్రం వేళ ఉరుములు, మెరుపులతో మొదలైన వాన గంటసేపు కురిసింది. భారీ వర్షానికి జహీరాబాద్‌లోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. జహీరాబాద్‌తో పాటు– మునిపల్లి, ఝరాసంగం మండలాల్లోనూ మోస్తారు నుంచి భారీ వర్షం పడింది. మునిపల్లి మండలంలోని బుదేరా, మేళాసంఘం గ్రామాల్లో వడగండ్ల వాన దంచి కొట్టింది.

# మంత్రి కోమటిరెడ్డిపై బిఆర్ఎస్ హక్కుల నోటీస్

**హైదరాబాద్,22(తెలుగు వెలుగు):** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.

## రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టుల మంజూరు

- పోస్టులను మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసిన ఆర్థికశాఖ

**హైదరాబాద్,22(తెలుగు వెలుగు):** గ్రామ పరిపాలనను మరింత పటిష్టం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టులు (జిపిఓలను) మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఈ పోస్టులను మంజూరు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ విఆర్ఓలు, మాజీ విఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకొని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. త్వరలోనే ఈ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇటీవల కేబినెట్ భేటీలో ఈ ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. గతంలో విఆర్ఓలుగా పనిచేసి ప్రస్తుతం పలు శాఖల్లో ఉన్న 6 వేల మందిని గ్రామపంచాయతీ పాలనా అధికారులుగా నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది. అదనంగా మరో 4 వేల పోస్టులకు ప్రభుత్వం దరఖాస్తులను తీసుకోనుంది. ఉగాది తర్వాత 50 వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది.**సిఎం రేవంత్‌కు, రెవెన్యూ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు:** లచ్చిరెడ్డి10,954 జిపిఓ పోస్టులను మంజూరు చేసినందుకు సిఎం రేవంత్‌కు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జేఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రెవెన్యూ జేఏసీ కృషి ఫలితంగానే రాష్ట్రంలో 10,954 గ్రామ పాలన అధికారుల(జీపీఓ) పోస్టులు మంజూరు అయ్యాయని చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో సిఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ పాలన అధికారుల వ్యవస్థను అందుబాటులోకి ప్రభుత్వం తెలుస్తుందన్నారు.

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

రూపంలో కేంద్రా నికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా, రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకు వస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపా ను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నా మని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు– పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు.

# సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తాం: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతు బంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు.బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- నిధులకు కొరత లేదన్న డిప్యూటి సిఎం
- రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం



**హైదరాబాద్,22(తెలుగు వెలుగు):** దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ– సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ–, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ– వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు– చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,22(తెలుగు వెలుగు):** కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.



# కాంగ్రెస్ కూడా ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారింది

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోకముందే మాట్లాడడం మంచిపద్ధతి కాదని, ఇలా మాట్లాడకుండా కేంద్రం విధి విధానాలు ప్రకటించినప్పుడు మాట్లాడితే మంచిదని అన్నారు. దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశం కోణంలో ఆలోచన చేయాలి తప్ప సంకుచిత ఆలోచన చేయవద్దని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని సభలైనా పెట్టుకోవచ్చునని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రచారాలను నమ్మి సమావేశం నిర్వహించడం సరికాదని హితవు పలికారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఇలానే కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేసి ఇప్పుడు కుప్పకూలి పోయిందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారంటూ అబద్ధపు ప్రచారాలు చేశారని గుర్తు చేశారు. ఆ శక్తి ఎవరికీ లేదు సాధ్యం కాదని తెలిసినా కూడా మోసకారులు, అబద్ధాల కోరులు ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తారనడానికి ఆ ఒక్క ఉదాహరణ చాలని ఈటల తెలిపారు. సీట్లు తగ్గుతాయనిది కూడా అలాంటి ప్రచారమేనని స్పష్టం చేశారు. గొప్ప రాష్ట్రంగా ఉన్న కర్ణాటకని కాంగ్రెస్ ఖతం పట్టించిందని అన్నారు. ఇలా రాష్ట్రాలను దిగజార్చి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసి అప్పులు పుట్టని రాష్ట్రాలుగా చేశారని ఎద్దేవా చేశారు.

# మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు– చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీ–కరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

# దాడులకు పాల్పడిన వారి నుంచే నష్టపరిహారం వసూలు

- నాగపూర్ అల్లర్లపై సమీక్షలో సిఎం ఫడ్నవీస్ వెల్లడి



**ముంబై,22(తెలుగు వెలుగు):** మహారాష్ట్రలోని నాగపూర్ లో మార్చి 17న చెలరేగిన అల్లర్లలో పెద్దఎత్తున ఆస్తినష్టం, రాళ్లదాడులు, వాహనాలకు నిప్పుపెట్టిన ఘటనలపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఘాటుగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ సమక్షంలో పోలీసు ఉన్నతాధికారులతో జరిపిన సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హింసకు కారణమైన వారి నుంచి ఆస్తి నష్టం మొత్తాన్ని వసూలు చేస్తామని చెప్పారు. వారు డబ్బులు చెల్లించని పక్షంలో వారి ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయిస్తామన్నారు. హింసాకాండ ఘటనల్లో పోలీసులపై దాడికి దిగిన వారిని కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియో రికార్డులను విశ్లేషించి 104 మంది నిందితులను గుర్తించామని, 92 మందిపై ఇప్పటికే చర్యలు ప్రారంభించామని సీఎం తెలిపారు. వీరిలో 12 మంది మైనర్లు కూడా ఉన్నారని చెప్పారు. 1992 తర్వాత ఇలాంటి ఘటనలేవీ చోటు–చేసుకోలేదనీ, పోలీసులపై దాడికి దిగిన వారినెవ్వరినీ విడిచిపెట్టమని చెప్పారు. అల్లర్లు చెలరేగిన 4–4.5 గంటల్లోనే పోలీసులు పరిస్థితిని అదుపు చేశారని, అయితే డీసీపీ స్థాయి అధికారితో సహా పలువురు పోలీసులు గాయపడ్డారని తెలిపారు.అల్లర్లలో బంగ్లాదేశీయుల హస్తం ఉందా అనే విషయంపై అడిగినప్పుడు, ప్రస్తుతం దీనిపై ఏమీ చెప్పలేమని, దర్యాప్తు కొనసాగుతోందని ఫడ్నవిస్ తెలిపారు. దీని వెనుక ఎవరు ఉన్నా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# హిందీరచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

- తొలిసారి ఛత్తీస్‌ఘడ్ రచయితకు అవార్డు



**న్యూఢిల్లీ,22(తెలుగు వెలుగు):** ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. 88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నునంచి ఈ అవార్డు అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మక, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అత్యుత్తమ కృషికి ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నాము' అని కమిటీ– ఓ ప్రకటనలో తెలిపింది. విలక్షణమైన భాషా నిర్మాణం, భావోద్వేగ రచనలకు పేరుగాంచిన శుక్లా 1999లో తన 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థి' పుస్తకానికి సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. 1961లో స్థాపించబడిన జ్ఞానపీఠ్ అవార్డును మొదట మలయాళ కవి జి. శంకర కురుప్‌కు 1965లో 'ఓడక్కుళల్' అనే కవితా సంకలనం కోసం ఇచ్చారు.



## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి అన్నదాన కార్యక్రమం



**గుమ్మడిదల:** శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం వీరన్న గూడెం (బొంతపల్లీ )శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి నవహ్నిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా 24-3-2025 సోమవారం ఉదయం 11-45 నిమిషాలకు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కల్యాణోత్సవం జరుగును. అన్నదానం చేయు దాత శ్రీ . మానస బాల్ రాజ్ గౌడ్ , (శ్రీ వినాయక ఫైనాన్స్ కమ్యూ నికేషన్స్) వర్తక సంఘము అధ్యక్షులు ,గ్రామం:(బొంతపల్లి) మున్సిపాలిటీ - గుమ్మడిదల జిల్లా:సంగారెడ్డి తెలంగాణ.శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కల్యాణోత్సవం రోజున భక్తులు అందరు అధిక సంఖ్యలో వచ్చి స్వామి అమ్మవారికి దర్శించుకొని స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం తిలకించి అన్న ప్రసాదం స్వీకరించి స్వామీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు. గత 11 సంవత్సరాల నుండి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి నవాహ్నిక బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవం రోజు శ్రీ బాల్ రాజ్ గౌడ్ అన్నదానం చేస్తు స్వామి అమ్మవారి సేవలో పాల్గొంటున్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మోహీద్ పటేల్‌కు ఆహ్వానం




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 22:** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలం, కమలాపూర్ గ్రామంలో ఈ నెల 27వ తేదీ గురువారం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికినారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్‌ను ఆహ్వానం పలికి, ఆహ్వాన పత్రాలను అందజేసిన భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారాం.ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయడానికి ఎంఐఎం పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## ఘనంగా పుల్లూరు నారాయణదాసు 25వ వార్షికోత్సవ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయ వ్యవస్థాపకులు పుల్లూరు నారాయణదాసు 25వ వార్షిక ఆరాధన ఉత్సవాలు కూకట్పల్లి ఆలయంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై పాలాభిషేకం, పుష్ప బిల్వార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కృష్ణరాజ్ పుత్, మేకల రమేష్, శివా చౌదరి ,బండి సుధా, స్వరూప గౌడ్‌లు పాల్గొన్నారు.



# నిజాయితీని చాటిన మమత ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ ఐ.టి. సెల్..

- **దొరికిన ఫోన్‌ను బాధితులకు అందజేత : అదనపు ఎస్పీ శ్రీ ఎ. సంజీవరావ్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** తేది: 21.03.2025 నాడు మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో మమత ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ ఐ.టి. సెల్, సంగారెడ్డి జిల్లా, లంచ్ విరామంలో ఇంటికి వెళుతుండగా ఐ.టి.ఐ బస్ స్టాండ్ వద్ద ఒక ఫోన్ కనిపించింది. టెక్నికల్ సపోర్ట్ తో అట్టి ఫోన్ యొక్క యజమాని వివరాలను సేకరించి, ఈ రోజు తేది: 22.03.2025 నాడు అదనపు. ఎస్పీ శ్రీ ఎ.సంజీవ రావ్ గారి చేతుల మీదుగా బాధితులకు అందించడం జరిగింది.వివరాలలోనికి వెళితే తేది: 21.03.2025 నాడు మధ్యాహ్నం అందాజ 1.00 గంట సమయంలో మర్పల్లి మండలం, నర్సాపూర్ తాండాకు చెందిన బాబ్య సొంత పని మీద సంగారెడ్డి పట్టణానికి వచ్చి, తిరిగి ఇంటికి వెళ్లేందుకు గాను సంగారెడ్డి ఐ.టి.ఐ బస్ స్టాండ్ వద్ద బస్సు ఎక్కి బయలు దేరానని, అదే సమయంలో తన ఫోన్ పడిపోయిందని తెలియజేశారు.నిజాయితీగా దొరికిన ఫోన్ గురించి వివరాలను సేకరించి, తిరిగి బాధితులకు అందించడంలో మమత నిజాయితీని చాటుకుందని అదనపు ఎస్పీ గారు మమత ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ ను అభినందించారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు . మండల కేంద్రమైన కొండాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు .ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని వివిధ తరగతి గదులలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థులు కోసం ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. తాగునీటి వసతి కల్పించాలని,విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఓఆర్ఎస్ అత్యవసర మందులు అందుబాటులో ఉంచి వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతుండడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.

- **గర్భిణీలు బాలింతలతో మాట్లాడి పోషకాహారం అందుతున్న తీరును తెలుసుకున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లాలోని కొండాపూర్ మండలం, మల్కాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని , ప్రతిభ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం కోసం అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన గర్భిణీ స్త్రీలు బాలింతలతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రం ద్వారా వారికి అందుతున్న సేవలను గురించి వివరాలను వారితో మాట్లాడి తెలుసుకున్నారు. సరైన పౌష్టికాహారం తీసుకోవాలని సమయానికి టీకాలు తీసుకోవాలని ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను వైద్యుల సూచన మేరకు వాడాలని సందర్భంగా మహిళలకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల ప్రకారం మహిళలకు పోషకాహారం అందించడం కోసం అభివృద్ధి కోసం అందిస్తున్న సేవలు వివరాలను కలెక్టర్ ఈ సందర్భంగా వారికి వివరించారు. అంగన్వాడి ద్వారా అందించిన సేవలను ప్రతి వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గంకత్వ పూడికను తీసి మరమ్మతులు చేపట్టాలి

- **సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన వినతిపత్రం**
- **సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండలంలో ఉన్న గంగకత్వ పూడికను తీసి మరమ్మత్తులు చేయాలని, రైతులందరికీ ఉపయోగపడే విధంగా ఈ గంకత్వను వినియోగంలోకి తీసుకొని రావాలని సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈరోజు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించి తాసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగిందిఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివపేట మండలంలో గంకత్వ చెరువు మండల ప్రజలకు నిరుపయోగంగా తయారైంది అన్నారు. ఈ గంకత్వను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం మరమ్మత్తులు చేపించి రైతులందరికీ అందుబాటులో తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గంకత్వ ఆయకట్టు కింద 11 గ్రామాల ఉన్న చెరువులకు నీరు వెళ్తుంది. ఈ చెరువుల నిండడం వలన ఆ చెరువు కింద ఉన్న ఆయకట్టు మొత్తం పుష్కలంగా పంటలు పండే అవకాశం ఉంది అన్నారు. ఒకప్పుడు ఈ గంకత్వ కాలువనే ఈ మండలంలో ఉన్న రైతులకు ప్రధాన సాగునీరుగా ఉండేది. పాలకులు పట్టించుకోకపోవడం వలన ఈ గంకత్వ నిరుపయోగంగా తయారైంది అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో సదాశివపేట మండలంలో ఉన్న గంకత్వ పూడికకు చెరువుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మండలంలో సాగునీరుకు ఉపయోగపడే గంగత్వ రైతులు చూసి మురిసిపోతున్నారు తప్ప ఆ నీరు పంట పొలాలకు రావడం లేదని బాధపడుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ గంకత్వ అభివృద్ధికి పూడికకు మరమ్మత్తులకు ప్రత్యేక నిధులు కేటాయించి రైతులందరికీ సాగునీరు అందుబాటులో వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సదాశివపేట సిపిఎం నాయకులు భూషణం ఎండి ఖయ్యూం నర్సింలు రాజు శేఖర్ రాములు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

- **ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు కోసం లక్ష రూపాయలు విరాళం అందజేసిన మర్యాద అశోక్ రమాదేవిలు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ%శీ%లో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్పల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహం కోసం కూకట్పల్లి వాస్తవ్యులు మర్యాద అశోక్ రమాదేవిలు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. శనివారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ ఛైర్మెన్ తులసి రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి





**తెలుగు వెలుగు మార్చి 22:** గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించాలని సంకల్పంతో ఈ ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని క్యాంపు నిర్వహకులు సామ్యూల్ జోసెఫ్, అశ్రీత పోచంపల్లి అన్నారు, శనివారం శంకర్ పల్లి మండలంలోని సేరిగూడ గ్రామంలో ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ మరియు మెడికవర్ హాస్పిటల్, రెనోవా హాస్పిటల్ వైద్యులచే ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు, ఉచిత వైద్య శిబిర నిర్వాహకులు సామ్యూల్ జోసెఫ్,అశ్రీత పోచంపల్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, ఈ శిబిరంలో నిపుణులైన అన్ని రకాల వైద్యులచే పరీక్షించి వారికి ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు, అలాగే కార్డియాలజీ డాక్టర్ సూచన మేరకు ఈసీజీ కూడా ఇక్కడే తీయడం జరిగిందని అన్నారు, మొత్తం తొమ్మిది మంది డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు, సేరిగూడ గ్రామానికి చెందిన 300 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మెడిసిన్ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు, భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు

## ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి వెంటనే ప్రొసీడింగ్‌లు ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లాలోని రెవిన్యూ,మున్సిపల్ పంచాయతీరాజ్ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫిరెన్స్. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్ రుసుము రాయితీ పథకం కింద డబ్బులు చెల్లించిన వారికి వెంటనే ప్రొసీడింగులు అందజేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లాలోని రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి టెలికాన్ఫిరెన్స్ ద్వారా జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు ఎంపీలు పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ కు రుసుము చెల్లించిన దరఖాసుదారులకు వెంటనే ప్రొసీడింగ్లు అందజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు ప్రభుత్వం ఈ నెల 31 వరకు అవకాశం కల్పించిన 25% రాయితీపై అవగాహన కల్పించి 100% దరఖాసుదారులు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు సూచించారు ఇందుకోసం వివిధ ప్రచారం మాధ్యమాలను విరివిగా వినియోగించుకోవాలని ఆటోల ద్వారా, మైక్ ల ద్వారా ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్లు ఎంపీ ఓ లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మున్సిపల్ బిల్ కలెక్టర్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్లతో ప్రతిరోజు సమీక్ష నిర్వహించి రోజు వారు టార్గెట్లను నిర్ణీత గడువులోగా చేరుకునేలా చర్యలు చేపట్టాలని రోజువారి పురోగతిని జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు వెంటవెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫిరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన శ్రీ సాయి మాధవి విద్యార్థులు



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** శనివారం విడుదలైన ఆదికవి నన్నయ యూనివర్శిటీ డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో శ్రీ సాయిమాధవి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అత్యధిక గ్రేడ్ పాయింట్లతో ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ తేతలి రామభద్రారెడ్డి చెప్పారు. బియస్సీ విభాగంలో వి.ఆశాజ్యోతి 9.33, ఎస్.లక్ష్మి శ్రీదేవి 9.2, ఎస్.తేజ భువని 9.06, కె.లావణ్య 8.93, జి.మహాలక్ష్మి 8.93, ఎం. నాగలక్ష్మి 8.8, ఎస్. ద్వారకారాణి 8.8 బీజెడ్సి విభాగంలో పి.ధనశ్రీ 9.2, కె.వి.భువనేశ్వరి 9.0, జి.కావ్య 8.9 మరియు బీకాం విభాగంలో ఎస్. లక్ష్మణరెడ్డి 9.33, కె.లావణ్య9.2, పి.మోహనశిరీష 9.15, ఎ.సౌమ్య 9.0 తో ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ తేతలి రామభద్రారెడ్డి వివరించారు.ఈ సందర్భంగా యూనివర్శిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎం.ఎస్.ఆర్. విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణరెడ్డి, సత్యభామ స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవీలత, శ్రీసాయిమాధవి డిగ్రీ కాలేజ్ మల్లంపూడి ప్రిన్సిపాల్ ఎన్.నవీన్, ఎం.ఎస్.ఆర్.జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి,సత్యభామ స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ అమన్ రషీద్ అభినందించారు.

## శభాష్ మోకిల పోలీస్

- మోకిల ఇన్స్పెక్టర్ వీరబాబుకు సత్కారం




**తెలుగు వెలుగు మార్చి 22 శంకర్ పల్లి:** మండల పరిధిలోని మోకిల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వీరబాబు ప్రతిభకు సత్కారం లభించింది. మోకిల స్టేషన్ పరిధిలో జరిగిన ఓ మర్డర్ కేసును వీరబాబు సమర్థంగా ఛేదించడంతో నిందితుడికి జీవితఖైదు శిక్ష పడేలా చేశారు. ఈ కేసులో కీలకపాత్ర పోషించిన వీరబాబు సేవలను గుర్తించిన సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. అవినాష్ మహంతి చేతుల మీదుగా రివార్డ్ అందుకున్న వీరబాబు మాట్లాడుతూ, నా కృషిని గుర్తించి రివార్డ్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఇది నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోంది అని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖలోని ఇతర అధికారులు, సిబ్బంది వీరబాబుకు అభినందనలు తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ పద్మలత..

**తెలుగు వెలుగు పెద్ద శంకరంపేట్ మార్చి 22:** మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలను అల్లాదుర్గ్ సిడిపిఓ పద్మలత శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.. కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించారు.. కోడిగుడ్లు పాడైన వాటి నాణ్యత సరిగా లేకున్నా వాటిని ఇవ్వకుండా మంచివి లబ్ధిదా రులకు ఇవ్వాలని ఆమె ఆదేశించారు.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ బాలింతలకు సరైన పౌష్టికాహారం అందుతుందని వీటిని లబ్ధిదారులు వినియోగించుకోవాలని అన్నారు.. పేట కేంద్రంలోని ఒకటి రెండు ఐదు అంగన్వాడీ కేంద్రాలలో పలు రికార్డులను పరిశీలించారు తనిఖీల్లో సెక్టార్ సూపర్వైజర్ పుష్పలత.. ఐసిడిఎస్ సిబ్బంది అన్నారం అంగన్వాడీ టీచర్లు అనురాధ.. సుక్కమ్మ లు పాల్గొన్నారు..



## ప్రాథమిక దశ నుండే క్రమశిక్షణతో కూడిన విద్య:ప్రిన్సిపల్ ఎన్‌పి అబ్బాయి రెడ్డి







**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ప్రాథమిక దశ నుంచి క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన అవసరమని జిబిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నల్లమిల్లి పెద్దబ్బాయి రెడ్డి అన్నారు.జూనియర్ కళాశాల డైరెక్టర్ గొలుగూరి జగన్నాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు చిన్నతనం నుండి పెద్దల పట్ల ప్రేమాభిమానాలు,గౌరవం కల్పించేలా కృషి చేయాలి అన్నారు. శనివారం స్థానిక జిబిఆర్ సెమినార్ హాల్లో జిబిఆర్ ఎసి క్యాంపస్ నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ , ఒకటి రెండు తరగతుల విద్యార్థులకు రెయిన్ బో కిడోస్ కార్యక్రమం అత్యంత వైభవంగా, వినూత్నంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆద్యంతం ఆకట్టుకున్నాయి. అనంతరం తమ గ్రాండ్ పేరెంట్స్ పట్ల ప్రేమ గౌరవం పెంపొందించే విధంగా ముఖ్యంగా చిన్నారులైన విద్యార్థులతోనే సత్కరిండం విశేషం. విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిబిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ జి హరిప్రసాద్, హెచ్ఎం రామారావు, ప్రైమరీ హెచ్ఎం భువనేశ్వరి, ప్రీ ప్రైమరీ హెచ్ఎం కామాక్షి, బీసీ క్యాంపస్ హెచ్ఎం వరలక్ష్మి, ఇంచార్జ్ వెంకటరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రశాంతి రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి, పూర్వపు ప్రిన్సిపల్ ఉమా వెంకటరెడ్డి, డైరెక్టర్ హరినాథ్ రెడ్డి, గేమ్స్ డైరెక్టర్ మహేంద్ర రెడ్డి, ఏఓ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువస్తాం... పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధిపరి చేందుకు మరి నీ నిధులు తీసుకువస్తామని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ బస్తి కాలనీలో రూ.35.00 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మరియు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో మొగులమ్మ బస్తి కాలనీ లో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని తెలియచేసారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం నాగప్రియ, మేనేజర్ ఝాన్సీ నాయకులు కార్యకర్తలు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను శనివారం క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు పంపిణీ చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినపల్లి డివిజన్ కు చెందిన యం.డి ఇర్ఫాన్ కు సి.యం రిలీఫ్ ఫండ్ ద్వారా 75 వేల రూపాయల చెక్కును అందజేశారు.

## బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డికి అభినందనల వెల్లువ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మొదటిసారి శేరిలింగంపల్లి అసెంబ్లీ పర్యటనలో భాగంగా ఈ రోజు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొరడాల నరేష్ స్వగృహంలో భోజనానికి హాజరయ్యారు. ఆయనను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీంద్రరావు, బిజెపి రాష్ట్ర నాయకులు లంగటి నరేందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ , బిజెపి జిల్లా కార్యదర్శి స్రవంతి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్, బిజెపి డివిజన్ మాజీ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, బిజెపి ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి, తదితరులు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## పటాన్‌చెరు ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన 'కాట'








**పటాన్‌చెరు:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, పటాన్‌చెరు పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య గారు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాట శ్రీనివాస్ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, ఉపవాస దీక్షలు విరమించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ లో నివాసం ఉంటున్న రామారావు లివర్ సమస్యతో నిమ్స్ హాస్పిటల్ లో చేర గా ఆయన కుమారుడు మిథిల్ కూకట్పల్లిలోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించారు. కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేసుకున్నగా వారికి 1,50,000 రూపాయల మంజూరు అయ్యింది.ఇట్టి మంజూరైన చెక్కును కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావుల చేతుల మీదుగా రామారావు భార్య అంజమ్మ వారి కుమారుడు మిథిల్ లకు అందజేశారు. ఈ కార్యక్రమలో కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంజమ్మ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి గొట్టిముక్కల వెంకటేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సత్యనారాయణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ రోగులకు భోజనం వాటర్ బాటిల్ల పంపిణీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సత్యనారాయణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సూరారం లోని మల్లారెడ్డి హెల్త్ సిటీ హాస్పుటల్ దగ్గర రోగులకు మరియు వారితో వచ్చిన వారికి భోజనము, మంచినీళ్ల ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ రోగులకి, తోడుగా వచ్చే వారికి సాయంకాలం పూట భోజనము దొరకడం, కొంచెం కష్టంగా ఉంటుంది కావున వారికి ఎంతో కొంత సహాయం చేయాలని భావించి, ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ట్రస్ట్ ఇన్చార్జిలు రమాదేవి, అరవిందు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# నీరు లేనిదే మానవ మనుగడే లేదు..: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** భూగర్భ జలాలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.జిల్లా భూగర్భ జలవనరుల శాఖ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం పై అవగాహన సదస్సు. నీరు లేనిది మానవ మను కూడా లేదని సమస్త జీవకోటి మనుగడ నీటిపైనే ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం జిల్లా భూగర్భ జల వనరుల శాఖ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం తెర్పోల్ ఉన్నత పాఠశాలలో " సహాయ NGO స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన ప్రపంచ జల దినోత్సవం అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పంచభూతాలలో నీరు ఒకటిఅని నీరు లేనిది సమస్త జీవకోటికి మనుగడ లేదని కలెక్టర్ అన్నారు. ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అవసరానికి మించి మనం నీటిని వృధా చేయడం వల్ల భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటిపోతున్నాయన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటిని ఎక్కడికక్కడ నిల్వచేసి భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలు ,చెక్ డాంలు ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు నీటి వృధాను అరికట్టవలసిన అవసరం ఉందన్నారు . అవసరమైన మేరకే నీటిని వినియోగించుకోవాలని నీరు వృధా పోకుండా చూడాలని, గ్రామాలలో సింగిల్ ఫేస్ మోటర్ల కుళాయిల వద్ద నీటి వృద్ధాపోకుండా,ఆన్ ఆఫ్ లు ఏర్పాటు చేయడంతో పాటు ఇంకుడు గుంతలు ప్రతి ఇంటికి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇలానే నీటి వృధా చేస్తే భవిష్యత్తులో తాగునీటి కోసం యుద్ధాలు జరిగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మన అవసరం మేరకు భూగర్భ జలాలు వృద్ధి చెందడం లేదని దీంతో భూగర్భ జలాలు తగ్గి బోరుబావులలో నీరు రాక పంటలు ఎండిపోతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి ఇకముందు తలెత్తకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడడంతో పాటు వర్షపు నీటిని ఎక్కడిక్కడ నిలువచేసి భూగర్భ జలాల పెంపొందించడానికి కృషి చేయాలన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి హామీ పథకం ద్వారా భూగర్భ జలాల పెంపు కోసం చేపడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు భూగర్భ జలాల ఆవశ్యకతను తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి నీటి వృధాను అరికట్టేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు . జిల్లా భూగర్భజలశాఖ అధికారి గంగ నర్సిములు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా మరియు జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డా"డి.వైద్యనాథ్ లు మాట్లాడుతూ, భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, జిల్లా కలెక్టర్ ద్వారా అందచేయడం జరిగింది.జిల్లాలో భూగర్భ జలాలను ఉత్తమంగా నిర్వహిస్తున్నటువంటి, భూగర్భజలాల వినియోగ రుసుమును విధిగా చెల్లిస్తున్నటువంటి పరిశ్రమలకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, బాలరాజ్,మండల రెవెన్యూ అధికారి ఎస్తేర్, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ రవి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దశరథ్, సహాయ భూగర్భజల శాస్త్రవేత్తలు డా"సంతోష్ కుమార్, వజీయుద్దిన్, రవి, బాలకృష్ణ, ఎల్లన్న, వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనశ్రీ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## రామకృష్ణకు జాతీయ పురస్కారం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండలంలోని నిజాంపూర్ (కె) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోట్రు. రామకృష్ణ జాతీయ తెలుగు ప్రజ్ఞానిధి పురస్కారం అందుకున్నారు. శనివారం తమిళనాడులోని పాండిచ్చేరిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతి సేవా సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ మాడుగుల రత్నకుమారి, నేషనల్ చైర్మన్ యువి రత్నం, జాతీయ కన్వీనర్ మరియు అవార్డు కమిటీ డైరెక్టర్ ధనాసి ఉషారాణి చేతుల మీదుగా రామకృష్ణ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.యువీ రత్నం మరియు ఉషారాణి మాట్లాడుతూ వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఈ పురస్కారం అందజేస్తున్నట్లు తెలియజేశారు.రామకృష్ణ మాట్లాడుతూ అవార్డు అందజేసిన తెలుగు కళా రత్నాల సంస్కృతి సేవా సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఐదో సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన జిబిఆర్ విద్యార్థులు



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిగ్రీ ఫలితాల్లో ఐదో సెమిస్టర్ కు చెందిన జిబిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ యొక్క ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ ఎన్ పి అబ్బాయి రెడ్డి తెలిపారు. శనివారం ప్రిన్సిపల్ అబ్బాయి రెడ్డి మాట్లాడుతూ బి జెడ్ సి విభాగంలో కె సాయి నిహారిక 9.60 కె శిరీష 9.47 కె. భువనేశ్వరి, సత్తి సుమలత 9.33 సాధించారని చెప్పారు. ఎంపీసీఎస్ విభాగంలో పి విజయలక్ష్మి 9.47 ఆర్ వి ఆర్ రజిత 9.33 ఎం బులి వీర మాధవి 9.20, ఎం ఎస్ సి ఎస్ విభాగంలో ఎం భార్గవి ప్రియ 9.33 ,కే విగ్నేష్ 8.93 ,ఎస్ హరితలక్ష్మి 8.80 ,ఎం సి సి ఎస్ విభాగంలో కె సాయి మణికుమార్ 9.33,యు పవన్ చక్రవర్తి 8.27 బికాం కంప్యూటర్స్ విభాగంలో ఎన్ రోషిని భవ్య సూర్య తేజశ్రీ 8.50, కె దివ్యవాణి, నల్లమిల్లి లక్ష్మీ సౌమ్యశ్రీ 8.17 సాధించడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు.ఎస్ జిపిఏ సాధించిన విద్యార్థులందరినీ జిబిఆర్ కళాశాల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి కొండబాబు,కళాశాల డైరెక్టర్లు బి రత్నారెడ్డి ,డివిఆర్ఏ పాపిరెడ్డి, కె హరినాధ రెడ్డి, జి. జగన్నాథరెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పీ.ఆర్.ఎల్ స్వామి, జిబిఆర్ స్కూల్స్ డీన్ జి హరిప్రసాద్ తదితరులు అభినందించారు.

## జర్నలిస్ట్ చెన్నగళ్ల సందీప్ కుమార్ ఔదార్యం..

### - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పెళ్లిరోజు సందర్భంగా ఫ్యానుల బహుకరణ

**నందిగామ:** నందిగామ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం పునః నిర్మాణంలో భాగంగా నందిగామ మండలం ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక పాత్రికేయుడు చెన్నగళ్ల సందీప్ కుమార్ దేవాలయానికి పది సీలింగ్ ఫ్యానులను విరాళంగా అందించేందుకు దేవాలయ కమిటీతో శనివారం ఒక ప్రకటనలో తెలిపి,చందాను రాశారు.ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ ప్రసిద్ధి గాంచిన అయ్యప్ప దేవాలయం పునః నిర్మాణంలో తనవంతు భాగస్వామిని అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతుల పెళ్లిరోజు కానుకగా ఫ్యానులను బహుకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు జిల్లెళ్ళ బాల్ రెడ్డి,కోశాధికారి ఎదిరా శ్రీకాంత్ గౌడ్,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ సర్పంచులు కొమ్ము వెంకట్ రెడ్డి, జిల్లెళ్ల వెంకట్ రెడ్డి,వంకాయలు రాంరెడ్డి,శ్రవణ్ పట్వారీ,0మాజీ ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి,కుమారస్వామి గౌడ్, గురుస్వాములు హరిజీవన్,దేపల్లి అశోక్ గౌడ్,లక్ష్మయ్య యాదవ్, జిల్లెళ్ల రాంరెడ్డి,శేఖర్ రెడ్డి,మెక్కొండ కుమార్ గౌడ్, అంజి యాదవ్,శేఖర్ గౌడ్,ఎంకిర్యల నర్సింహ,చిన్నతుప్పర నర్సింహ, జంగ అంజయ్య,కావలి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తేలికపాటి వర్షానికి రోడ్లపైకి వస్తున్న మురికి నీళ్లు

### • వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసుల ధర్నా...

**తెలుగు వెలుగు న్యూస్ పేద్ద శంకరంపేట్ మార్చ్ 22:** మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని దుర్గ భవాని మందిరం వీధిలో .. రెండవ వార్డు మరియు 14వ వార్డు ప్రియాంక కాలనీ తోపాటు పలు కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం కాలనీవాసులు రహదారిపై నిరసన వ్యక్తం చేశారు.. నిన్న సాయంత్రం కురిసిన వర్షానికి మురికి కాలువలు పొంగిపొర్లడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.అలాగే వీధి దీపాలు కూడ రావడం లేదు. దీనికి తోడు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు కూడా సక్రమంగా రావడం లేదని.. వీధి దీపాలు వెలగడం లేదని పలు సమస్యలను వారు వివరించారు.. చిన్నపాటి వర్షం కురిస్తే పెద్ద శంకరంపేటలోని పాత గ్రామపంచాయతీ వీధిలో మురికి కాలువలు పొంగిపొర్లుతున్నాయి.. మాణిక్ ప్రభు మందిరం వీధిలో.. పోచమ్మ దేవాలయం వీధిలో... పాత గ్రామపంచాయతీ నుండి భవాని





కమాన్ వరకు మురికి నీరు రహదారిపై పొంగిపొర్లుతుండడంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు.. పలుమార్లు సంబంధిత పంచాయితీ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. గత కొన్ని రోజులుగా పలు వార్డులలో సైతం మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు పట్టణవాసులు పేర్కొంటున్నారు.. పదవ తరగతి పరీక్షల కేంద్రాల వద్ద సైతం పాల కేంద్రం వద్ద రహదారిపై నీరు నిలిచి ఉండడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు... ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పెద్ద శంకరంపేట పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పట్టణవాసులు విన్నవించుకున్నారు లేనిపక్షంలో మెదక్ కలెక్టర్ కు పెద్ద ఎత్తున వెళ్లి మా బాధలు వెల్లపుచ్చుకుంటామని తెలిపారు.

# బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల నమోదులో భయాందోళన వద్దు : కలెక్టర్ ప్రశాంతి

### - జాతీయ సగటు కంటే తక్కువగా క్యాన్సర్ పాజిటివ్ కేసులు

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** బిక్కవోలు మండలం బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల నమోదు విషయంలో ఎటువంటి భయాందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ సగటు కంటే తక్కువగా క్యాన్సర్ పాజిటివ్ కేసుల గుర్తించడం జరిగిందని జాతీయ సగటు ప్రతి 10 వేలకి 30 మందికి క్యాన్సర్ కేసుల నమోదు అవుతుండగా అనపర్తి నియోజక వర్గం బలభద్రపురంలో 23 కేసులు గుర్తించడం జరిగిందని వెల్లడించారు.గ్రామస్థులకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక వైద్య బృందం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతోందని ఆదివారం కూడా గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని వివరించడం జరుగుతుందని ఆ ప్రకటన పేర్కొన్నారు.సోమవారం హెూమి బాబా బృందం గ్రామంలో విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించడం జరుగుతుందని జాతీయ సగటు రేటు కంటే తక్కువగా క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు ఇంటింటి సర్వే లో వైద్య ఆరోగ్య శాఖాధికారులు గుర్తించినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనుమానిత కేసుల విషయంలో కూడా తగిన విధంగా పరీక్షలు నిర్వహించేందుకు, అందుకు అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.



## షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా "పిట్ట రజిత"

**● ఉత్తర్వులు అందజేసిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు జ్యోతి**



**షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా చౌదరిగుడా మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు పిట్ట రజిత వెంకటయ్య ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి చేతుల మీదుగా ఎంపిక ఉత్తర్వులను అందజేశారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆదేశాల మేరకు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా పిట్ట రజిత వెంకటయ్య బాధ్యతలు అప్పుజెప్పినట్లు తెలిపారు. పిట్ట రజిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి తన వంతు సహకారం అందిస్తానని మహిళా విభాగాన్ని పూర్తిస్థాయిలో పటిష్టపరుచుతానని రజిత వెంకటయ్య తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మండల పార్టీ అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు, తదితర మహిళా కార్యకర్తలకు పార్టీ కార్యకర్తలకు తదితరులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. శక్తి వంచన లేకుండా మహిళా విభాగం అభ్యున్నతికి పాటుపడతానని పిట్ట రజిత తెలిపారు.

## ఇంటింటి సర్వేతో క్యాన్సర్ లక్షణాలున్న వ్యక్తులను గుర్తిస్తున్నాం: కలెక్టర్ ప్రశాంతి

**● ఆరోగ్య పరిస్థితి పై సమగ్ర డేటా సేకరణ**



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** బలభద్రపురంలో ఇంటింటి సర్వే ద్వారా క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారిని గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం,అంకాలజిస్టు సూచనలు సలహాలు మేరకు తగిన వైద్య చికిత్స అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు.శనివారం బిక్కవోలు మండలం బలభద్రపురంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పర్యటించి, క్షేత్ర స్థాయిలో తీసుకుంటున్న చర్యలపై విలేఖరులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ బలభద్రపురంలో 2,492 గృహాల్లో సుమారు 10 వేల మంది జనాభా ఉన్నట్లు, క్యాన్సర్ కేసుల నమోదు నేపధ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను అప్రమత్తం చేసి ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు.దీని కోసం 31 బృందాలను నియమించామని,ప్రతి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య వివరాలు సేకరించడం జరుగుతోందని వెల్లడించారు.అందులో భాగంగానే గ్రామస్థులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసు కోవడం జరుగుతోందని పేర్కొన్నారు. వారి అభిప్రాయాలను కూడా పరిగణన లోనికి తీసుకోవడం,అందుకు అనుగుణంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు.ఇప్పటి వరకూ సేకరించిన డేటా ఆధారంగా 23 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వారిలో వివిధ రకాలకు చెందిన క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించినట్లు ఆమె చెప్పారు.అంకలజిస్ట్ ల సూచనలు, సలహాలను అనుసరించి క్యాన్సర్ కేసుల గుర్తించి, తదుపరి వైద్య పరీక్షలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దుర్బలమైన ప్రాంతాలను గుర్తించి క్యాన్సర్ ప్రభావం ఉండడానికి గల కారణాలను తెలుసుకోవడం జరుగుతుందని ఇందుకు సమన్వయ శాఖల ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రోటోకాల్ ను అనుసరించి వైద్య పరీక్షలు చేయనున్నట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అందించే నివేదికలు ఆధారంగా క్యాన్సర్ కేసుల నమోదు కావడానికి గల మూల కారణాలను తెలుసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.వాతావరణ కాలుష్యం, కుటుంబ నేపథ్యం, వయస్సు రీత్యా, వ్యక్తిగత ఆరోగ్య స్థితి ఆధారంగా క్యాన్సర్ కేసుల నమోదు పై దృష్టి పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కాకినాడ రంగారాయ మెడికల్ కళాశాల నుంచి స్పెషలిస్ట్ వైద్యులు తీసుకుని రావడం జరిగిందనీ, అంకాలజిస్టు వారి సూచనలను అనుసరించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. జిజిహెచ్, ఆరోగ్య సేవా, ప్రవేటు ఆసుపత్రుల్లో క్యాన్సర్ కి చెంది ఈ గ్రామానికీ చెందిన వారు తమ వైద్య సేవలు పొందుతున్న వివరాలను కూడా సేకరిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కాకినాడ జిజిహెచ్ ఎస్పిఎం హెచ్ వో డి డా. పి సుజాత, 8 మంది వైద్యులు, 7 మంది స్పెషలిస్ట్ వైద్యులు, 31 టీమ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**- బొమ్మరవేణి తిరుమల తిరుపతి**

**రామడుగు, మార్చి 22:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్ అన్నారు. రామడుగు మండల కేంద్రంలోని జామా మసీదులో శనివారం వారు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు అందించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, దేశరాజ్ పల్లి మాజీ సర్పంచ్ కోల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆసిఫ్, సీనియర్ నాయకులు యునూస్, నీలం లక్ష్మణ్, జబ్బార్, సలావుద్దీన్ అబ్దుల్ మజీద్, వసీం ముస్లిం మత పెద్దలుతదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి : మాజీ మంత్రి వేణు



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పై అధికార పగ్గాలు చేపట్టిన పది నెలల కాలంలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమవుతోందని వైసిపి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. శనివారం అనపర్తి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన బిక్కవోలు, రంగంపేట మండల పార్టీ ముఖ్య నేతలతో జరిగిన ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా వేణు హాజరయ్యారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఏది చెప్పారో ముఖ్యమంత్రిగా గత ఐదేళ్లలో ఆ విధంగానే చేశారని ఆయన అన్నారు.అనంతరం మండల అధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికల్లో బలబద్రపురం ఎంపీటీసీ సభ్యురాలు సబ్బెళ్ళ సుజాత వీర్రాఘవరెడ్డి, రంగంపేట మండల కో ఆప్షన్ సభ్యుని ఎన్నికకు బాలవరంకు చెందిన కరుపోతు సత్యనారాయణ ని ఆయన ఎంపిటిసిలు, నేతల ఏకగ్రీవ అభిప్రాయంతో నియోజవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, మాజీమంత్రి వేణుగోపాలకృష్ణ సంయుక్తంగా అభ్యర్థిత్వాలను ప్రకటించారు. ఈ సమావేశంలో సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి (మురళి), పోతుల ప్రసాద్ రెడ్డి, సత్తి నాగిరెడ్డి (రాజా), ప్రసాద్ రెడ్డి, సత్యంశెట్టి వెంకటరమణ, గుబ్బల అలేఖ్య లేజర్ బాబు, పేపకాయల రాంబాబు, కొల్లాటి ఇజ్రాయిల్, నల్ల శ్రీనివాసరావు ఇంకా పెద్ద ఎత్తున ఎంపిటిసిలు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన ఊరు. మన మాట ఓ మంచి బాట...

**గద్వాల్ మల్దకల్:** నేతువాని పల్లె గ్రామము మల్దకల్ మండలం జోగులాంబ గద్వాల జిల్లాలో మన ఊరు మన మాట ఓ మంచి బాట అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి సిపిఐ మల్దకల్ మండలం నాయకుడికి ఎలుకూరు రంగన్నకు నేతువానిపల్లి గ్రామస్తుల చిరు సన్మానం చేయడం జరిగిందినడిగడ్డ హక్కుల పోరాట సమితి నేతివానిపల్లి గ్రామ నాయకుడు బి తిమ్మప్ప సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎలుకూరు రంగన్న మాట్లాడుతూ రాజకీయం.రాజకీయ వ్యవస్థ చాలా నాటకాలు ఆడుతోంది, ఆడుతూ సభ్య సమాజానికి మంచిని నేర్పక చెడును ప్రభావితం చేస్తున్నది. ఎన్నికలలో భాగంగా తమ స్వార్థం కోసం యువకులకు మద్యపానాన్ని అలవాటు చేసి ఎన్నికలు అయిపోయిన తర్వాత యువకుల జీవితాలు చిన్నాభిన్నం చేసుకునేలా రాజకీయ వ్యవస్థ నాయకులు చేస్తున్నారు అని ఎలుకూరు రంగన్న తెలియజేశారు. మనం ఓటు వేసి గెలిపించిన నాయకులు మంచి చేస్తున్నారా చెడు చేస్తున్నారా అనే కోణంలో ప్రజలు ఆలోచించాలని ఎలుకూరు రంగన్న కోరారు. మనం ఓటు వేసి గెలిపించిన నాయకుడు ప్రభుత్వ భూముల్ని ప్రభుత్వ బావుల్ని ఆస్తుల్ని కాపాడుతున్నారా లేక బినామీలతో దాసోహం ( కబ్జా)చేసుకుంటున్నారా ఒకసారి ప్రజలు మనం గెలిపించిన నాయకులు ఏం చేస్తున్నారో వెనక్కి తిరిగి పరీక్షించాల్సిన అవసరం చాలా చాలా చాలా ఉన్నదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మనం వేసే ఓటుతో పుణ్యాన్ని పాపాన్ని కొనితెచ్చుకుంటున్నాము కాబట్టి రేపు జరగబోయే ప్రతి ఎన్నికలలో ఆచితూచి ఆలోచించి మంచి సేవకుడికి నీతి నిజాయితీ నిక్కచ్చితో కమిట్మెంట్తో ఉన్న మంచి సేవకులకు ఓటు వేయాలని పదే పదే తెలియజేశారు.నడిగడ్డలో విద్యావంతులు పెరగాలి. విద్యావంతులు పెరిగినప్పుడే ఎవరికి ఓటు వేయాలో ఎవరికి ఓటు వేయకూడదో ఆలోచిస్తారు, ఆలోచింపజేస్తారు అని తెలియజేస్తూ మన నడిగడ్డలో సరైన విద్య లేకనే, విద్యావంతులు లేకనే మన నడిగడ్డలో కొంతమంది రాజకీయ నాయకులు ఏకాధిపత్య రాజకీయ వ్యవస్థను కొనసాగిస్తున్నారు అని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈరోజు పిల్లల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుపై, పిల్లల నడవడికను పిల్లల మాట తీరును. పిల్లలు చేసే ప్రతి పని పై. పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన సంరక్షకుల పైనే ఉన్నదని ఎలుకూరు రంగన్న తెలియజేశారు. మొక్కై వంగనిదే మానై వంగదు అనే మాటను ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకొని తమ పిల్లల జీవనశైలిని మార్చుకునేటట్టు ఎదిగేటట్టు భవిష్యత్తులో మంచి దారిలో వెళ్లేటట్టు చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని తెలియజేశారు. అదేవిధంగా మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ఏ ఏ విషయాలలో ఎలా ఉండాలో క్యారెక్టర్, ప్రవర్తన, మాట తీరు, న్యాయం, అన్యాయం,ధర్మం, అధర్మం,సానుభూతి,ప్రేమ, దయ గుణము, బంధాలు, ఉమ్మడి కుటుంబాలు,ఆరోగ్యం, స్నేహం. భార్యాభర్తలు ఎలా ఉండాలో. లాంటి అనేకమైన విషయాలలో మనిషి అనేవాడు ఎలా ఉండాలి ఎలా ఉండకూడదో నేతి వానిపల్లి గ్రామ ప్రజలకు తెలియజేయడం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతి వానపల్లె గ్రామస్తులు పెద్దలు యువతీ యువకులు, సిపిఐ మల్దకల్ మండలం కార్యదర్శి ఎలుకూరు రంగన్న ( బి జి ఆర్), నడిగడ్డ హక్కుల పోరాట సమితి నేతవాని పల్లె గ్రామ నాయకుడు బి.తిమ్మప్ప. నర్సింలు. వీరేష్.వెంకటేష్.తిమ్మప్ప. పరశురాముడు పాల్గొన్నారు.

## చరిత్ర కట్టడాలను కూల్చివేస్తారా...?

**● చోద్యం చూస్తున్న గద్వాల మున్సిపల్ కమిషనర్**




**జోగులాంబ గద్వాల్:** అనంత ఫంక్షన్ హాల్ యజమాని పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలి కొత్తబావిని పరిశీలించిన బి అర్ ఇమ్మానుయేల్ బృందం గద్వాలలో చరిత్ర కట్టడాలను కనుమరుగు చేస్తున్న బడా బాబులు వారికి సహకరిస్తున్న వివిధ రాజకీయ పార్టీ నాయకులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి కొత్త బావిని కబ్జా చేయడమే కాకుండా ఉన్న బావిని పూడ్చివేసి చరిత్ర లేకుండా కనుమరుగు చేస్తున్న అనంత ఫంక్షన్ హాల్ యజమాని,?చట్టాలను చుట్టాలుగా మార్చుకొని మోకరిల్లుతున్న వేళ ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలని ప్రజలు కోరుతున్నరు.ఇవేమీ పట్టనట్టుగా ధనార్జానే ధ్యేయంగా పెట్టుకున్న వ్యక్తి కీ గద్వాల రేవిన్యూ, మున్సిపల్ వ్యవస్థ ఏం చేయలేదా? పేదోడు ప్రభుత్వ స్థలంలో గుడిసె వేసుకుంటే దౌర్జన్యంగా పోలీసులు, రెవెన్యూ సిబ్బందిని ఎగదోషి వారి ఆస్తులపై చర్యలు...గద్వాల నడిబొడ్డున జరుగుతున్న ఈ అక్రమ కబ్జాలు చేస్తున్న వ్యక్తి పై ఎలాంటి చర్యలు లేవు..ఇలా ఉన్నవాడే కబ్జాలు చేస్తే సక్రమం లేనోడు కబ్జా చేస్తే అక్రమం అనే ధోరణి గద్వాల మున్సిపల్,రెవిన్యూ, పోలీసు అధికారులు మానుకోవాలిఇదే బావిని పేదవాడు కబ్జా చేస్తే ఈ పాటికి కటాకటాల పాలు చేస్తుంట్రీ మట్టి పోస్తున్న పేపర్లో టీవీల్లో ఇంటిపేరుతో సహా మారు మ్రోగేది బడా నాయకుడు రాజకీయ అందలం ఉన్న ఒక నాయకుడు కబ్జా చేసి మట్టి కొట్టి కొత్త బావిని పూడ్చి వేస్తే కూడా ఇంతవరకు ఏ టీవిలో రాకపోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు తక్షణమే కొత్త బావిని పూడ్చేసిన అనంత ఫంక్షన్ హాల్ యజమానిపై చర్యలు తీసుకొని ఆ బావిలో మట్టిని మళ్లీ పూడిక తీసి యధావిధి స్థితిలో ఉంచాలని డిమాండ్ చేస్తున్నాంగద్వాల మున్సిపల్ కమిషనర్ పూడ్చిన బావిని యధాస్థితికి తీసుకురాకపోతే మేము టౌన్ పోలీస్ స్టేషన్ లో బావిని పూడ్చిన వ్యక్తిపై సదరు అధికారులపై కచ్చితంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని మనవి చేస్తున్నాం..ఈ కార్యక్రంలో బెందల రాజేష్ రాజకుమార్ రాము నర్సింహా కిరాక్ రమేష్

## షాద్ నగర్ ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలపై కాయకల్ప బృందం తనిఖీ








**షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య అధ్యయన (కాయకల్ప) మిర్యాల గుడ ఏరియా ఆసుపత్రి బృందం శనివారం తనిఖీ చేసింది. షాద్ నగర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ జి మాధవి, దేవి తదితరులు బృందానికి 8 విభాగాలకు సంబంధించిన వివరాలను వారికి వివరించారు. బృందం సభ్యులు డాక్టర్ వై ప్రజ్ఞా రెడ్డి ఆసుపత్రిని పరిశీలించి మౌలిక వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, శానిటేషన్, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, భోజనం, మందుల పంపిణీ, రోగుల పట్ల సిబ్బంది ప్రవర్తన తీరుపై బృందం ఆరా తీసింది. ఆస్పత్రి పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రి సిబ్బందిని బృందం అభినందించింది.

## ఐపీఎల్ బెట్టింగ్లకు పాల్పడితే జైలుకే...




**అన్నపురెడ్డిపల్లి మార్చి 22 ( తెలుగు వెలుగు ప్రతినిధి):** శనివారం నుండి ఐపీఎల్ క్రికెట్ ప్రారంభమైన సందర్భంగా చాలామంది యువకులు ఈజీగా డబ్బు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడు తున్నారని,అలాంటి వారి పై కఠినంగా వ్యవహరిస్తామని అన్నపురెడ్డిపల్లి మండల ఎస్సై చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.క్రికెట్ బెట్టింగ్ తో ఆర్థికంగా దెబ్బతి ని ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, కాబట్టి యువత వీటికి దూరంగా ఉండాలని కోరారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. వినోదం కోసం ఆడే ఆట ను వినోదంగానే చూడాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 గానీ,స్టేషన్ నెంబర్ 8712682045 గానీ సమాచారం ఇవ్వాలని కోరారు.

## విద్యార్థులకు ఆర్థిక చేయూత..

**హైదరాబాద్:** పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతనిస్తూ ఉన్నత విద్య అభ్యసించడానికి బాసటగా నిలవాలని వివేకానంద డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆర్ లావణ్య అన్నారు. మలబార్ గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు ఉపకార వేతనాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని 2024-25 సంవత్సరానికి గాను 83 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మలబార్ గ్రూప్ సంస్థ ఉదారపుతో లో ముందుకు వచ్చి పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ స్కాలర్షిప్ కాలేజీ కోఆర్డినేటర్ అనుపమ, మలబార్ గ్రప్ నిర్వాహకుడు సయ్యద్ ముజీబ్, మేనేజర్ బి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన తర్వాతనే.. రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి

● రిజిస్టర్ ఫార్మసిస్ట్ గుర్రపు నరేష్



**ములుగు, మార్చి 22 :** ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం.. లబ్ధిదారులకు అపన్న హస్తమే అయిన.. ప్రభుత్వం రేషన్ కార్డును తప్పనిసరి చేయడం, నిరుద్యోగ కుటుంబాలకు శాపంగా మారనుందని, రేషన్ కార్డు ఆప్షన్ తీసివేయడం గాని, కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత గాని, రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించాలని రిజిస్టర్ ఫార్మసిస్ట్ గుర్రపు నరేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.దీనిలో ప్రదానం గా రేషన్ కార్డు ఉన్నవారికే ఇవ్వడం సరి కాదని,ఎందుకంటే కొత్త రేషన్ కార్డు అప్లై చేయడానికి గత నెలలో పాత రేషన్ కార్డు లో పేరు తొలగిస్తేనే కొత్త రేషన్ కార్డు అప్లై చేయడానికి ఆన్లైన్ లో తీసుకుంది. ఇప్పుడు కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు కనుక, రేషన్ కార్డు ఇచ్చిన తర్వాత, అప్పుడు రాజీవ్ యువ వికాసం డేట్ ఇవ్వండి అప్లై చేయడానికి చివరి తేదీ ప్రకటించాలని, చాలా మంది ఇప్పుడు రాజీవ్ యువ వికాసం అప్లై చేయడానికి నష్టపోతున్నారని, దయచేసి మా విన్నపం గవర్నమెంట్ పట్టించుకొని, అందరికి రాజీవ్ యువ వికాసం అప్లై అప్లై చేయడానికి రేషన్ కార్డు ప్రధానం గా ఉన్న ఆప్షన్ తీసివేయాలని, లేదంటే కొత్త రేషన్ కార్డు ఇచ్చి అప్పుడు రాజీవ్ యువ వికాసం ప్రారంభం చేయాలని పేర్కొన్నారు.

## అద్భుతాలు సాధిస్తున్న కస్తూర్బా విద్యార్థినులు: ప్రత్యేక అధికారిని పి.మేనక





**ఖానాపూర్, మర్చి 22 :** సామాజిక ఆర్థిక అంతరా లను తగ్గిస్తూ బాలిక విద్యలో అద్భు తాలు సాధిస్తున్న కస్తూర్బా విద్యార్థి నులు ఖానాపురం మండ లంలో అశోక్ నగర్ బాలిక విద్యలోని అవాంతరాలను అంతరాలను తగ్గిస్తూ కస్తూర్బా విద్యార్థులు ప్రభుత్వ కొలువులు సాధిస్తూ పురోగమిస్తున్నారు. ఖానాపురం మండలం అశోక్ నగర్ లోని కస్తూర్బా పాఠశాలలో చదివిన భూక్య అనూష సెంట్రల్ గవర్నమెంట్ కొలువు సాధించింది. బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా ఎంపికైన అనూషను అభినందిస్తూ సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రత్యేకమైన ప్రశంసను ప్రోత్సాహాన్ని అందించి నట్లు పాఠశాల ఎస్ఓ పి మేనక ఆనందాన్ని వ్యక్తం చేశారు. మినిస్ట్రీ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుండి లభించిన ఈ ప్రోత్సాహాన్ని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈ వి నరసింహారెడ్డి తెలియజేసినట్లు తెలిపారు. పేదరికంలో ఉండి ఉన్నత స్థాయి కి ఎదిగిన అనూష విజయం పట్ల బాలిక విద్యకు స్ఫూర్తి లభిస్తుందని అభిప్రాయపడ్డారు. అనూష సాధించిన కొలువు పట్ల స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈ వి నరసింహారెడ్డి. రాష్ట్ర బాలిక విద్య సాధికారత కోఆర్డినేటర్ శిరీష . గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీమతి ఫ్లోరెన్స్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మేనక ను మరియు సిబ్బందిని అభినందించారు. విద్యార్థిని విజయం పట్ల అనుష గ్రామం నర్సంపేట మండలం ముత్యాలమ్మ తండాలో సంతోషన్ని వ్యక్తం చేసారు.

## జనగామ తరలి వెళ్లిన సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా నేతలు...





**కరీంనగర్ జిల్లా,మార్చ్22 :** జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా నామకరణం చేయాలని గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తలబెట్టిన నిరాహార దీక్షకు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి గౌడ సంఘం నాయకులు తరలి వెళ్లారు. జనగామ జిల్లాలో జరిగిన ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలో భాగంగా జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన గీతా కార్మికులకు పది లక్షల ఎక్స్గ్రేషియా వెంటనే అమలు చేసి, గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా విడుదల చేసి, తాడిచెట్టు ప్రమాద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వం బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి అందించిన గీతా కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం కింద వచ్చే మొత్తాన్ని , గాయపడ్డ వారికి రూ. 15000 ,అదేవిధంగా మరణించేవారికి వచ్చే 25 వేల రూపాయల కార్యక్రమాన్ని పునరుద్ధరించి గీతా కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గ్రామాల్లో బెల్ట్ షాపులు త్వరలో నిషేధించి గీతా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఏప్రిల్ 2 సర్వాయి పాపన్న వర్ధంతి లోపు సర్వాయి పాపన్న జిల్లా ప్రకటించకుంటే గౌడ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెడగొని బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కోల నర్సగౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల శారద గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి ఇల్లందుల అంజిబాబు గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లర్ల కొమురయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల సదానంద గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు బత్తిని నాగమణి గౌడ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గండి మమత గౌడ్ పెద్దపల్లి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు భూషణవేన అఖిలేష్ గౌడ్ జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా కార్యదర్శి రావుల రాజు గౌడ్ జిల్లా నాయకులు పంజాల రవి గౌడ్ పాల్గొని ఒకరోజు దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దీక్ష నిర్వాహకులు అంబాల నారాయణ గౌడ్ సంక్షేమ సంఘం నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ చేయించారు.

## కొత్తపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 108 సేవలు లేక జనం ఇక్కట్లు

● ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాహనం అందుబాటులో ఉంచాలి



**బయ్యారం,మార్చ్ 22:** మండలంలో 29 పంచాయతీలు, వాటి పరిదిలో సుమారుగా 90 హమ్లెట్ గ్రామాలు ఉన్నాయి. మండల కేంద్రంలో మోడల్ హాస్పిటల్, కొత్తపేట– గంధంపల్లి పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. మండలంలోని అత్యవసర వైద్యం కోసం రోగులకు అందుబాటులో ఉండే 108 సేవలు కొత్తపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండక పోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.మండల కేంద్రంలో 108 అంబులెన్స్ రెండు వాహనాలు మండల కేంద్రంలోనే అందుబాటులో ఉండటం తో మారుమూల గ్రామంలో గర్భిణీలు, ఇతర అత్యవసర సేవలకు అందుబాటులో లేక పోవటం వల్ల ఏజెన్సీ గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.వెంటనే 108 అంబులెన్స్ సేవలను కొత్తపేట ఆరోగ్య కేంద్రంలో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని పలువురు అధికారులు కోరుతున్నారు.**పాయం సరిత,నమలపాడు. స్థానికురాలు.** ప్రమాద సమయంలో మా ఊరికి అంబులెన్స్ రావాలంటే చాలా సమయం పడుతుంది. సెల్ ఫోన్ సిగ్నల్ అరకొరగా వస్తుంది.ఆపద సమయంలో 108 అంబులెన్స్ ఫోన్ చేసినా సరైన సమయానికి రావడం లేదు.కొత్తపేట హాస్పటల్లో 108 వాహనాన్ని నిలిపి ఉంచితే త్వరగా వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి.



పాయం సరిత,నమలపాడు. స్థానికురాలు.

## మానవాళి మనుగడకు నీరే ఆధారం – నీటిని పొదుపు చేయకపోతే భవిష్యత్ తరాలకు ఎంతో ముప్పు : కె. శ్రీనివాసరావు





**ములుగు జిల్లా మార్చి 22 :** గోవిందరావుపేట మండల కేంద్రంలో గల చల్వాయి గ్రామంలోని కస్తూరిబా గాంధీ స్కూల్ ఆవరణలో యువతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా చాల్వాయి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో భూగర్భ జల శాఖ ములుగు వారి సహకారంతో చల్వాయి గ్రామ రైతులకు మరియు పాఠశాల విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె.శ్రీనివాసరావు భూగర్భ జల ములుగు జిల్లా అధికారి హాజరై నీటి ప్రాధాన్యత మరియు వివిధ మండలాలలో భూగర్భ జలాల పరిస్థితులను వివరించారు.ఈ సందర్భంగా వారు రైతులకు విద్యార్థినిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హిమాని నదులను సంరక్షించుకొనుట గురించి మరియు భూగర్భ జలాలను సంరక్షించుకొనుట గురించి మెలకువలను పద్ధతులను క్షుణ్ణంగా వివరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు మానవ మనుగడకు అత్యంత ప్రధానమైనటువంటిదని నీటిని సహజ వనరులుగా మనం పొదుపు చేయాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని ఇప్పుడు భూగర్భ జలాలను పొదుపు చేయలేకపోతే భవిష్యత్ తరాలు ఎంతో పెద్ద ముప్పుని అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎంపీడీఓ గోవిందరావుపేట జవహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భూగర్భ జలాలు సంరక్షించుకోవడం మనందరి ప్రాథమిక బాధ్యత అని అందుకు రైతులు పాఠశాల విద్యార్థులు కృషి చేయాలన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవిందరావుపేట మండలంలో చల్వాయి గ్రామంలో మరియు ఇతర గ్రామాలలో భూగర్భ జలాలు గతం కంటే తక్కువ స్థాయిలో నమోదవుతున్నాయని ఇందుకు ప్రతి ఒక్కరు వారి ఇంటి వద్ద ఇంకుడు గుంతల్ని నిర్మించుకొని వారి వంతుగా భూగర్భ జలాల పెంచుటకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమానికి మరొక అతిథిగా జె.ఓంకార్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి హాజరై మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవం రోజున పురస్కరించుకొని చాలా చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని భూగర్భ జలాలను హిమాని నదులను సంరక్షించుకోవడం మానవాళి మనగడకు ఎంతో ముఖ్యమని ఇలాంటి అవగాహన కార్యక్రమాలని రైతులకు పాఠశాల విద్యార్థులకు అనేకం ఏర్పాటు చేయాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు భూగర్భజల శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు పాఠశాల విద్యార్థులు వారి నిత్యజీవితంలో నీటి యొక్క ప్రాముఖ్యతను గుర్తించి నీటి పొదుపుని పాటించి నీరును పొదుపుగా ఉపయోగించాలని సూచించారు అనంతరం రీసోర్స్ పర్సన్ బండారి అనిల్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో రైతులకు విద్యార్థులకు అవగాహన కల్పించారుఎంపీవో శరత్ బాబు చల్వాయి గ్రామ కార్యదర్శి సిహెచ్ భారతి కేజీబీవీ ప్రత్యేక అధికారి వెంకటలక్ష్మి యువతరం యూత్ అధ్యక్షులు పి దశరథం మరియు చల్వాయి గ్రామ రైతులు విద్యార్థులు మరియు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన తిమ్మాపూర్ జేఏసి సభ్యులు..



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 22:** తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్ టి సి బస్టాండ్ ముందర గత రెండేళ్ల క్రితం నెలకొల్పిన మహనీయుల విగ్రహల ముసుగులను తొలగించి, ఆవిష్కరణ చేయించేలా సహకరించాలని కోరుతూ తిమ్మాపూర్ మండల జేఏసి సభ్యులు శనివారం రాత్రి కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. విగ్రహాల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ గత 13 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని జేఏసీ సభ్యులు తెలిపారు. రెండేళ్ల నుండి ప్రతీ రోజు ఆర్ టి సి అధికారులు బందోబస్తు పేరిట లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని సంజయ్ కి తెలిపారు. వెంటనే విగ్రహల ముసుగులు తొలగించి, ఆవిష్కరణ చేసేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సభ్యులు సుగుర్తి జగదీశ్వరాచారి, మాతంగి శంకర్, దుండ్ర రాజయ్య లు కోరారు.మాజీ మేయర్ వై. సునీల్ రావ్, పార్టీ నాయకులు సొల్లు అజయ్, బత్తుల లక్ష్మీనారాయణ జే ఏ సి సభ్యుల వెంట ఉన్నారు.

## నిషేధిత నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు





**మహబూబాబాద్ క్రైమ్, మార్చ్ 22 :** సారాయి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా ఈరోజు మహబూ బాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కురవి మండలంలోని చెర్ల తండా,బయ్యారం మండలం లోని చుంచు బంధం తండా, గార్ల మండలంలోని బాలాజీ తండా మరియు మహబూబాబాద్ లోని కమ్మల బండ తండా లలోమహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ మరియు డిటిఎఫ్ మహబూబాబాద్ టీంలు సంయుక్తంగా మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ జి. చిరంజీవి ఆధ్వర్యంలో సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడుల్లో 12 మంది ముద్దాయిలపై కేసులు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు.78 లీటర్ల సారాయి,50 కిలోల బెల్లం, 30 కిలోల పటిక ను సీజ్ చేసి 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయటం జరిగింది. సారాయి రవాణాకు ఉపయోగిస్తున్నటువంటి 03 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. పట్టుపడ్డ వారిని సంబంధిత తహసీల్దార్ ల ముందు బైండోవర్ చేయటం జరిగింది.ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై లు మౌనిక, కిరీటి,హెడ్ కానిస్టేబుళ్లు మధు, శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్స్ యాదగిరి,రాజు,శేఖర్, వెంకన్న,నర్సింగరావు,భవాని పాల్గొన్నారు.

## నూతనంగా వచ్చిన ఎస్ఐ జి. వంశీకృష్ణని మర్యాదపూర్వకంగా బిజెపి నాయకులు.



**గంగాధర మార్చి 22:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గంగాధర బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో గంగాధర స్టేషన్ లో నూతనం గా ఛార్జ్ తీసుకున్న ఎస్ఐ శ్రీ వంశీకృష్ణ గారిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. చెప్పండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్ మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు కోలా అశోక్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తూము నారాయణ మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజు మండల దళిత మోర్చా అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్ బీజేవైఎం మండల అధ్యక్షుడు దయ్యాల ప్రణయ్ గంగాధర మాజీ ఉపసర్పంచ్ గాలి పెల్లి శ్రీనివాస్ అర్ష రాజు పెరుక శంకర్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలకమ్మ తండ గిరిజనులకు న్యాయం చెయ్యాలి



**ఖానాపూర్ మర్చి 22:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజక వర్గంలోని ఖానాపూర్ మండలం చిలకమ్మ తండ గిరిజనులు గత యాభై సంవత్సరాల నుండి జీవనం కొనసాగుతున్నారు భూములను సాగుచేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా కుటుంబాలను పోషించుకుంటున్నారు వైయస్సార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కొంతమంది రైతులకు హక్కు పత్రాలను అందజేశారు. మరి కొంతమంది రైతులకు హక్కు పత్రాలను అందజేస్తామని హామీ ఇచ్చారు ఇప్పటివరకు హక్కు పత్రాలు ఇవ్వలేదని మాపై ఫారెస్ట్ అధికా రులు ఇబ్బందులు గురి చేస్తున్నారని ఇప్పటికైనా మా గిరిజనుల భూములను ఆదుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకన్న ఈర్య,గణేష్,రమేష్,సురేష్, బద్రు పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- కురవి కాంగ్రెస్ పార్టీ మండలం అంబటి వీరభద్రం గౌడ్



**కురవి మార్చి 22:** మండలం నల్లెల్ల గ్రామములో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం చేతుల మీదుగా చెక్కులను టేకుల తండా కు చెందిన గూగులోత్ అచ్చమ్మ భర్త లాలు కు 44000 వేల రూపాయలు, సూర్య తండా గ్రామముకు చెందిన అజ్మీర రవి కు 17000, అజ్మీర సక్రాంకు 11,500, నల్లెల కు చెందిన ఎస్ కే జానిమియా కు 60000 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నలెల్ల గ్రామ అధ్యక్షులు బండి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి ఉప్పాలయ్య ధర్మ సోత్ స్వామి, ధర్మ సోత్ శంకర్, తేజావత్ వీరన్న, దయ్యాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం...



**కరీంనగర్ టౌన్, మార్చి 22:** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "ప్రపంచ జల దినోత్సవం" నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ప్రపంచం, దేశంలోని నీటి లభ్యత, నీటి వనరులు, వాతావరణ మార్పులు, నీటి సంరక్షణ, వాతావరణ కాలుష్యం, మొదలైన అంశాలపై విద్యార్థులతో కూలంకషంగా చర్చించి, అవగాహన కల్పించారు. అకడమిక్ కో-ఆర్డినేటర్ మనోజ్ కుమార్, బి.తిరుపతి, ఆర్. దేవేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యాలయంలో ఈరోజు ఓకే నోవా మార్టియల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో...






**గంగాధర మార్చి 22 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో స్థానిక వివేకానంద విద్యాలయం గంగాధర లో ఈరోజు ఒకేనోవా మార్టియల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీ పరీక్షలలో 95 మంది విద్యార్థులు పాల్గొని కరాటేలోని వివిధ స్థాయి బెల్ట్ లను సాధించారు పాఠశాల కరెస్పాండంట్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కరాటే చీఫ్ ఎక్సమినర్ వసంతకుమార్ పాల్గొనగ కరాటే శిక్షణ వలన క్రమశిక్షణ మరియు ఆత్మరక్షణ పెంపొందుతాయని గుర్తు చేస్తూ ప్రతి విద్యార్థికి కరాటే లో శిక్షణ పొందాలని సూచించారు. కరాటే శిక్షకుడు పుల్లూరి శ్రీనివాస్ శిక్షణ పొందిన విద్యార్థులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా కరాటే బెల్టులను ఇప్పించడం జరిగింది.పాఠశాల డైరెక్టర్ గుడి. అనంతరెడ్డి ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు మరియు ఉషారాణి పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11న కరీంనగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలు

**కరీంనగర్,మార్చ్22:** కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏప్రిల్ 11న నిర్వహిస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పివి రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి శనివారం తెలిపారు. ఇటీవల తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏప్రిల్ 4 న నిర్వహించాలని అడాహక్ కమిటీ వేశారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ఏప్రిల్ 4 తేదీని ఏప్రిల్ 11 తేదికి మార్చారు. ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారి గా కాసుగంటి మాధవ రావు నియమిస్తూ బార్ అసోసియేషన్ లొ తీర్మానం చేసారు.

## ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు కనీస వేతనాల జీవోలను గెజిట్ చేయాలి...

- సింగరేణి నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టులకు పాల్పడడాన్ని ఖండించండి
- హైదరాబాద్ ధర్నాను అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామికం




**రామగుండం,మార్చ్22:** ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు కనీస వేతనాల జీవోలను గెజిట్ ముద్రించాలని, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 22న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విఫలం చేసేందుకు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం కామ్రేడ్ షేక్ యాకుబ్ షా వలి, కామ్రేడ్ ఆర్ మధుసూదన్ రెడ్డి, కామ్రేడ్ పెద్ద బోయిన సతీష్ తదితర రాష్ట్ర నాయకత్వాన్ని అక్రమంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదుపులోకి తీసుకున్నది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ మార్గాల ద్వారా అరెస్టులకు పూనుకుంటున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత కార్మిక వర్గం కోటి మందికి పైగా ఉన్నారని, నేడు రాష్ట్రంలో పెరిగిపోతున్న ధరలతో, చాలీ,చాలని జీతాలతో వీరంతా సతమతమవుతున్నారని అన్నారు. 2021 లో ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ఐదు కనీస వేతనాల జీవోలను ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చారని, కనీస వేతనాల సలహా మండలి లో గల ప్రభుత్వము, యాజమాన్యం మరియు కార్మిక సంఘాల ప్రతినిధుల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం కనీస వేతనాల జీవోలను ఫైనల్ చేశారు కానీ అట్టి జీవోలను ప్రభుత్వం గెజిట్ చేయలేదన్నారు. 2021 జూన్ లో విడుదల చేసిన జీవోలను నేటికీ గెజిట్ ముద్రించకపోవడం దుర్మార్గం అన్నారు. ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం, ఈనాటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దొందూ దొందే అన్న చందంగా పరిస్థితి ఉందన్నారు. 2021 లో విడుదల చేసిన 5 జీవోలలో జీవో నెంబర్ 21 సెక్యూరిటీ సర్వీసెస్, జీవో నెంబర్ 22 రోడ్ మరియు బిల్డింగ్ వర్కర్స్, జీవో నెంబర్ 23 స్టోర్ బ్రేకింగ్ వర్కర్స్, జీవో నెంబర్ 24 కన్స్ట్రక్షన్స్ అండ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ వర్కర్స్, జీవో నెంబర్ 25 ప్రైవేట్ మోటార్ వర్కర్ ఇట్టి అయిదు జీవోలలో కనీస బేసిక్ వేతనం 18 వేల 19 రూపాయలుగా నిర్ధారించారు అన్నారు. ఆనాటి నుండి వీడిఏ పాయింట్లు కలుపుకుంటే నేడు అది 22 వేల రూపాయలు అవుతుందన్నారు. ఈ జీవోలను గెజిట్ చేస్తే వీటి ప్రాతిపదికగా మిగతా జీవోలను కూడా సవరిస్తే కార్మిక వర్గానికి ఒక మంచి ఊరట లభిస్తుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరల వలన చాలీ,చాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమై కార్మిక వర్గం ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా జీవోలను సవరించకుండా కాలం గడపడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని కార్మిక సంఘాల తరపున ప్రభుత్వానికి విన్నవించినా పెడచెవిన పెట్టిందన్నారు. అందుకే గత ప్రభుత్వాన్ని కార్మిక వర్గం ఇంటికి పంపింది అన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించి తక్షణమే ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు జీవోలను గెజిట్ చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరిస్తున్నాం.

## భూగర్భ జలాలపై అవగాహన సదస్సు



**కురవి, మార్చి22:** భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రం లోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి హాజరై మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని, తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా భూగర్భజలశాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని,రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, అతిధుల ద్వారా అందచేయడం జరిగింది.జిల్లాలో భూగర్భ జలాలను ఉత్తమంగా నిర్వహిస్తున్నటువంటి మరియు భూగర్భజలాల వినియోగ రుసుమును విధిగా చెల్లిస్తున్నటువంటి విద్యా హెర్బ్, కంపెనీకి పరిశ్రమల విభాగంలో మైనింగ్ విభాగం గాయత్రి గ్రెనేట్స్, వ్యవసాయ శాఖ విభాగంలో భూక్య రవికుమార్, హార్టికల్చర్ విభాగం భాస్కర్, సన్మానం చేశారు.మండల రెవెన్యూ అధికారి సునీల్ రెడ్డి, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ వీరబాబు, సహాయ భూగర్భజల అధికారులు శ్రీనివాస్, స్నేహ, చేతన్, సహాయ వ్యవసాయ అధికారి మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను సహించేది లేదు: బిఆర్ఎస్వి గంగాధర మండల అధ్యక్షులు సాయిల్ల సంతోష్ కురుమ



**గంగాధర మార్చి 22:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంఈరోజు బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో ముందస్తుగా అరెస్టు చేసి గంగాధర పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది, ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇలాంటి అరెస్టుల వాళ్ళ ప్రతిపక్షాల గొంతు నొక్కడం తప్ప వేరే ఏమీ లేదు అన్నారు. ప్రజల తరపున ప్రభుత్వాన్ని అడుగుతే అక్రమ అరెస్టుల అని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో జారీ చేసిన సర్కులర్ ను వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాల రాస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారు త్వరలో బుద్ధి చెప్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారుబిఆర్ఎస్వి గంగాధర మండల అధ్యక్షులు సాయిల్ల సంతోష్ కురుమ మరియు టిఆర్ఎస్వి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ ద్యావ మధుసూదన్ రెడ్డి.

## పేదలకు ఆసరాగా హిరా ఫౌండేషన్ కరీంనగర్ సేవలు..

- పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు సరకుల పంపిణీ
- గ్రామాల్లో మసీదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన
- పేద విద్యార్థులకు విద్యాభ్యాసం, ఉచిత వసతి
- చైర్మన్ షేక్ అబూబకర్ ఖాలీద్ తోపాటు పలువురు దాతల ఆర్థిక మద్దతు
- హిరా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముస్తీ ఫియాస్ మొహియుద్దీన్ వెల్లడి





**కరీంనగర్,మార్చి22:** పేదలకు ఆర్థిక చేయూతనం దిస్తూ, వారి ముఖాల్లో కొత్త వెలుగులు తీసుకొస్తోంది హిరా ఫౌండేషన్ కరీంనగర్.. ముస్లింలు అత్యంత పర్వదినంగా భావించే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆ నెలంతా పండగలా భావిస్తారు. కానీ తాామున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కరోజు పండుగ జరుపుకోవడమే కష్టంగా భావించే పేద వర్గాలకు రంజాన్ మాసానికి సరిపడా నిత్యావసర వస్తువులను అందించి వారి ముఖాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఈ సంస్థ... ముఖ్యంగా గ్రామీణ ప్రాం తాల్లోని పేద కుటుంబాలకు ఆసరగా నిలుస్తూ గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు, ఇప్పటికే ఉన్న మసీదుల్లో మంచినీరు తదితర మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటునందిస్తోంది. సంస్థ స్థాపించిన 19 సంవత్సరాలుగా హిరా ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు, ఫౌండేషన్ చైర్మన్ షేఖ్ అబూ బకర్ ఖాలీద్ తో పాటు పలువురు దాతలు ఆర్థిక సాయం అందిస్తూ తోడ్పాటు నందిస్తున్నట్లు ట్రస్టీ ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ తెలిపారు. **రంజాన్ మాసంలో :** నిరు పేదలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసంలో పేద కుటుంబాల వారికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరకులు అందిస్తున్నారు. 2005లో సంస్థ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు గత 19 సంవత్సరాల్లో ఏటా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 2 వేల కుటుంబాలకు చేయూ తనందిస్తున్నారు.**మస్జిద్లలో మౌలిక వసతుల కల్పన...** ప్రతి రంజాన్ మాసం పురస్కరంచుకొని గ్రామీణ ప్రాంతాల్లోని మసీదుల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నారు. మసీదులే లేని గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో పనిచేసే ఇమామ్లకు వేతనాలందిస్తున్నారు.**వింతంతు, దివ్యాంగులకు పింఛన్లు:** గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద వర్గాలకు చెందిన వితంతువులు, దివ్యాంగులతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలను గుర్తించి నెల, నెలా కొంత మొత్తాన్ని వారికి పింఛన్లుగా అందించి వారికి ఆర్థిక చేయూత నందిస్తూ అండగా నిలుస్తున్నారు.**ఉచిత విద్య, వసతి:** గ్రామీణ ప్రాంతా ల్లో నివసించే పేద కుటుంబాలకు చెందిన బాలబాలికలతో పాటు, పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద కుటుం బాలకు చెందిన విద్యార్థులకు ఉచిత విద్య నందిస్తు న్నారు. ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి యువతకు ఉచిత కుట్టు శిక్షణ ఇప్పిస్తున్నారు. బాలబాలికలకు విద్యతో పాటు అవసరమైన వారికి ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తున్నారు.**జకాత్ ద్వారా ఆర్థిక వెసులుబాటు :** రంజాన్ సందర్భంగా సంపన్న కుటుంబాల వారు జకాత్ పాటిస్తారు. జకాత్ అంటే తాము సంపాదించిన దాంట్లో రెం డున్నర శాతం పేద వర్గాలకు ఖర్చు చేయాలి. ఇలా జకాత్ ద్వారా ఏటా సంస్థకు కొంత నిధులు వస్తాయని, హిరా సంస్థ చైర్మన్ సహా పలువురు దాతలు సంస్థ నిర్వహణకు ఇతోధికంగా ఆర్థిక సాయం అందిస్తున్నారని మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ తెలిపారు.

## దశాబ్ద కాలం పార్టీకి సేవలందించిన వారికే పదవులు

- మల్యాల సుజిత్ కుమార్, కరీంనగర్ డీసీసీ ఉపాధ్యక్షులు

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, మార్చి 22:** కరీంనగర్ జిల్లా: కాంగ్రెస్ లో దశాబ్ద కాలం పాటు నుండి కష్టపడుతున్న కార్యకర్తలు ఎందరో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా గౌరవ మానకొండూర్ శాసన సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ విశిష్ట సేవలు అందిస్తున్నారని, రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల అధ్యక్ష స్థానం మార్పు సాధారణ విషయమని అన్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్. గన్నేరువరం మండలంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మీడియాలో జిల్లా అధ్యక్ష స్థానం పై వస్తున్న వార్తలపై మాట్లాడారు. ఎలాంటి అపోహాలు లేకుండా గ్రామ మండల స్థాయి కార్యకర్తలకు తగిన గుర్తింపు తొందరలో లభిస్తుందని, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పదేళ్ల విశిష్ట సేవలు అందించిన వారిని క్యాటగిరి ఏ లో, అసెంబ్లీ ఎన్నికలముందు పార్టీ లో చేరి అధికారం లోకి రావడానికి తోడ్పాటు నిచ్చిన వారిని క్యాటగిరి బి లో, అధికారం వచ్చిన తరువాత పార్టీలో చేరిన వారిని కేటగిరి సి లో చేర్చడం జరుగుతుందని పార్టీ పదవులు నామినేటెడ్ పదవులు వాటికి అనుగుణంగా ఇవ్వడం జరుగుతుందని కాబట్టి కార్యకర్తలు అధైర్యపడొద్దని అన్నారు. వలసలు పార్టీలో ఉంటాయని కానీ జిల్లా అధ్యక్ష పదవి పై వలస వాదులు ఆశలు పెట్టుకోవద్దని సూచించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన సభ్యులు పరిస్థితులని చక్కబెట్టే పనిలో ఉన్నారని, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అలాగే పార్టీ లో జోడు పదవులు ఉండొద్దనే తీర్మానానికి అనుగుణంగానే నియామకాలు జరుగుతాయని సుజిత్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి, గన్నేరువరం మండల అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దేశరాజు అనిల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాడ సతీష్ రెడ్డి,నాయకులు ఏలేటి సతీష్ రెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం,
23 మార్చి 2025



# రక్తదానం మహోన్నత కార్యంలో.. కేంద్ర మంత్రి బండి సంజయ్.

- రక్తదానంతో ఆపదలో ఉన్న రోగులను రక్షించుకుందాం.. ప్రాణాలు కాపాడుదాం..
- రక్తదాన శిబిర బ్రోచర్ ఆవిష్కరణలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ...





**కరీంనగర్ జిల్లా, మార్చ్22:** ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం ఎంతో అవసరమని, రక్తదానం మహోన్నత కార్యమని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ అన్నారు. భరతమాత ముద్దుబిడ్డలు, ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్ ,రాజ్ గురువు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నటువంటి రక్తదాన శిబిర బ్రోచర్ ను శనివారం రోజున కరీంనగర్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ యువతను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమ సమయంలో యువతకు దేశభక్తి, ప్రజల పట్ల గౌరవం, పేదవారికి సహాయం చేయాలనే మంచి గుణాలు ఉండేవని, ఆ గుణముతోటే వాళ్లు మహా పురుషులయ్యారన్నారు. కానీ నేటి యువత మహానుభావుల యొక్క త్యాగాలను సేవలను స్ఫూర్తిని ప్రేరణను పొందడం లేదని, చెడు నాగరికతకు చెడు అలవాట్లకు, బానిసలై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత పెడదారిన పడకుండా మంచి లక్ష్యంతో, ఆలోచనలతో ముందు కొనసాగాలన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి కార్యాన్ని తలపెట్టి ముందు కొనసాగుతు నీఫా ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ రక్తదాన శిబిర ప్రోగ్రాంలను యువత సక్సెస్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని,తల సేమియా చిన్నారులను ఆపదలో ఉన్నటువంటి బాధపడుతున్నటువంటి అనేకమంది రోగులను నేడు రక్షించుకోవాల్సిన అవసరం ఉందని, అందుకే రక్తదానంతో వారికి ప్రాణ బిక్షపెట్టండన్నారు. దేశం నాకేమిచ్చింది అనేది కాకుండా ఈ దేశానికి నేనేమి ఇచ్చాను అనేటువంటి నినాదంతో ముందుకెల్లి,మన కుటుంబాలు రక్షించుకొని, ఇతర కుటుంబాలకు కూడా చేయూత ఇవ్వాలని,ఇది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రోగ్రాంలో భాగంగా పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో 60 మంది యువత దానం చేశారు. ఇట్టి ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి,ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు కే యాదవరాజు, మాజీ కార్పొరేటర్ నిఫా రాష్ట్ర సెక్రటరీ కొలగాని శ్రీనివాస్ , కరీంనగర్ జిల్లా నిఫా అధ్యక్షులు గొల్ల తిరుపతి పాల్గొన్నారు.

# కొండలమ్మ జాతరకు ముందే బిటి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

- స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య,అధికారులు స్పందించాలి.
- సిపిఎం గ్రామశాఖ అధ్వర్యంలో కంకర రోడ్డు పై అందోళన



**గార్ల, మార్చి 22:** మండలంలోని పినిరెడ్డి గూడెం గ్రామ సమీపంలో ఉన్న కొండలమ్మ దేవాలయంలో ఉగాది జాతర సమీపిస్తున్న తరుణంలో కంకర తేలిన రోడ్డుపై భక్తులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని వెంటనే బిటి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిపిఎం మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు,మల్లెల నాగమణి లు డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ అధ్వర్యంలో శనివారం గ్రామస్థులతో కలిసి కొండలమ్మ దేవాలయం ఎదురుగా కంకర తేలిన రోడ్డు పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో శేరిపురం క్రాస్ రోడ్డు నుండి దేవాలయం వరకు 80 లక్షల రూపాయల వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణం కు మాజీ ఎమ్మెల్యే హరిప్రియా అసెంబ్లీ ఎన్నికలకు ముందు శంకుస్థాపన చేసి సుమారుగా 15 నెలలు దాటిన బిటి రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉండి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత్యంతరం లేక ఈ ప్రాంత ప్రజలు కంకర తేలిన రోడ్డు పై ప్రయాణం సాగిస్తూ నరక యాతన పడుతున్న పట్టించుకునే నాథుడే లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 28 నుండి ఉగాది సందర్భంగా అంగరంగ వైభవంగా కొండలమ్మ జాతర మూడు రోజుల పాటు జరగనున్నాయని ఈ జాతర కు ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లా ల నుండి వేలాది మంది భక్తులు తరలి వస్తారని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జాతరకు ముందే భక్తులకు,ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా బిటి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, గోపాలపురం నుండి పినిరెడ్డిగూడెం మీదుగా బాలాజీ తండ వరకు శిధిలావమైన రోడ్డు కు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, మాజీ ఎంపిటీసి వి.పద్మ,సభ్యులు కె.బాల,వి.వీరభద్రం, సిపియం శ్రేణులు వి.సురేష్,ఆరోగ్యం, మంగమ్మ,ఝాన్సీ,నాగమణి, సరోజన,సాయి,గ్రామ పెద్దలు యం. వెంకటరెడ్డి,బ్రహ్మ చారి,వీరేశం,సమీప ప్రాంతాలకు చెందిన ప్రజలు ఉన్నారు.

# ఘనంగా గంప వెంకన్న జన్మదిన వేడుకలు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 22:** కరీంనగర్ జిల్లా: లయన్స్ క్లబ్ గన్నేరువరం లయన్ చాటర్ ప్రెసిడెంట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తన నివాసములో కుటుంబ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు యువకులతో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. క్రికెట్ జట్లకు క్రీడ దుస్తులను పంపిణీ చేసి ఈ సందర్భంగా లయన్ సభ్యులు సెక్రెటరీ జీల ఎల్లయ్య, ట్రెజరర్ తేళ్ల భాస్కర్,లియో క్లబ్ అడ్వైజర్ శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# బాధ్యత మరిచిన తాజా, మాజీ ఎమ్మెల్యేలు

- పరస్పర విమర్శలతో సమయం వృధా చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి, మాజీ ఎమ్మెల్యే రసమయి
- భాజపా మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 22:** కరీంనగర్ జిల్లా: మానకొండూర్ నియోజకవర్గంలో గత రెండు, మూడు రోజులుగా జరుగుతున్న సంఘటనలు దురదుష్టకరమని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ కూడ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కాకుండా ఒకరినొకరు పరస్పర నిందారోపణలు చేసుకుంటూ హంగు ఆర్భాటలతో అక్కరకు రాని నిరసనలు, బలప్రదర్శనలు చేసుకుంటూ బాధ్యతలు మరచి ప్రవర్తించటం సిగ్గు చేటని భాజపా మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి తెలిపారు. ఇకనైనా సమస్యల నుండి ప్రజల దృష్టి మరల్చడంలో పెట్టే శ్రద్ధ, సమస్యల పరిష్కారం మీద పెట్టి గన్నేరువరం నుండి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేదంటే బీఆరెస్ పైన ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్ పార్టీని కూడ సమస్యల పైన గ్రామ, గ్రామన నిలదీసి ప్రజల పక్షాన నిలబడుతుందని హెచ్చరిస్తున్నామని తెలిపారు.

# ప్రజా సేవ అదృష్టంగా భావించాలి

- అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ వీడ్కోలు సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, మార్చి 22:** ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి ప్రజలకు సేవలందించడం అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ శిక్షణ ఇక్కడ పూర్తిచేసుకొని హైదరాబాద్ వెళ్తున్నందున జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆలిండియా స్థాయిలో ర్యాంకు సాధించిన ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ విభిన్న సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు కలిగిన జిల్లాకు రావడం, ఇక్కడ శిక్షణ పొందడం భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఎక్కడ, ఏ స్థాయిలో ఉన్నా కరీంనగర్ జిల్లాను మరవద్దని కలెక్టర్ కోరారు. దిశ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి అభివృద్ధికి సహకరించారని తెలిపారు. ఎంచుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసేదాకా వదలని అధికారిగా అజయ్ యాదవ్ నిలుస్తారని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ విధి నిర్వహణలో భాగంగా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించారని అన్నారు. సాఫ్ట్ స్కిల్స్, టెక్నాలజీ పై అపారమైన అనుభవం ఉందని తెలిపారు. జిల్లా అధికారులతో మమేకమై క్షేత్రస్థాయిలో అనేక సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ ఒక సీనియర్ కలెక్టర్ నేతృత్వంలో పని చేయడం వల్ల పరిపాలనాపరమైన అనేక విషయాల పట్ల అవగాహన వచ్చిందని తెలిపారు. శిక్షణ కాలంలో కలెక్టర్ తనకు ఎన్నో విషయాల్లో సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించారని అన్నారు. విలువైన సమాచారం, అవగాహన కల్పించిన జిల్లా అధికారుల సహకారం ఎప్పటికీ మరువలేనని తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సహా పలువురు అధికారులు సన్మానించారు. అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పెయి, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, పవన్ కుమార్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యే ఉన్నప్పటికీ కూడా వివక్షతేనా....?

- విగ్రహాల ముసుగులు తొలగించాల్సిందే.

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 22:** మానకొండూర్ నియోజకవర్గం లో దళిత ఎమ్మెల్యే ఉన్నప్పటికీ కూడా మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించడం లో వివక్షతేనా అంటూ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జెంకి అనిల్ మాదిగ,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ఏకానందం,బిఎస్పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్,జిల్లా నాయకులు కళ్లెపెల్లి రాజేందర్ లు జే ఏ సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్ష శిబిరం లో ఆగ్రహం వ్యక్తం చేసారు. తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్ టి సి బస్టాండ్ ముందర గత రెండేళ్లు క్రితం నెలకొల్పిన అంబెడ్కర్, జగ్జీవన్ రాం ల విగ్రహ ముసుగులను తొలగించడం లో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. 13 రోజులుగా మండుటెండల్లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికి స్థానిక ఎమ్మెల్యే అయి ఉండి కూడా కనీసం స్పందించకపోవడం చాలా భాదాకరమన్నారు. ఆర్ టి సి కూడా ప్రభుత్వం లో భాగస్వామ్యమైనప్పటికి విగ్రహాలను ఆవిష్కరించకపోవడం లో అర్థమేందని ప్రశ్నించారు. కేవలం సజ్జనార్ అనే అధికారి వ్యవహార శైలి వల్ల విగ్రహాల ఆవిష్కరణ జరగకపోవడం విచారకరమన్నారు. ఏప్రిల్ మాసం ను పుణ్యమూర్తుల మాసం గా పేర్కొంటారని అందుకే ఏప్రిల్ 2 లోగా ఆవిష్కరణ విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేదంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. గత 12 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికి మీడియా ద్వారా విషయం తెలుస్తున్నా కూడా,సంబందించిన మంత్రు లు కూడా స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ రామడుగు సంపత్,ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం అంజి, మండల అధ్యక్షులు అలువాల సంపత్,మాజీ సర్పంచ్ లు బోయిని కొమురయ్య, వడ్లూరి శంకర్,మాజీ ఎంపీటీసి కనకం కొమురయ్య,కనకం రాములు,అంబాల సతీష్,సంగుపట్ల మల్లేశం,పొన్నం అనిల్, పాశం అశోక్ రెడ్డి, కొయ్య మురళి, లు దీక్షలో పాల్గొన్నటువంటి జేఏసి సభ్యులు దుంద్ర రాజయ్య,వంతడుపుల సంపత్,సుగుర్తి జగదీశ్వ రాచారి, మాతంగి శంకర్, సముద్రాల మల్లేశం,మేకల సునీల్ లకు సంఘీభావం ప్రకటించారు.





# అసెంబ్లీలో మడికొండ టెక్స్టైల్ పార్క్ పై Question Hour మాట్లాడిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ, మార్చి 22:** అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శనివారం అసెంబ్లీలో మడికొండ టెక్స్టైల్ పార్క్ పై Question Hourలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ..మడికొండ లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2009 లో అండ్ డెవలప్మెంట్ స్కీం క్రింద 364 మంది లబ్ధిదారులకు 60 ఎకరాలలో టెక్స్టైల్ పార్క్ కోసం భూమిని కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా తొలుత 164 మందికి లోన్లు అందించారు. దాదాపు 200 మందికి ఇంకా లోన్లు కాలేదని, అలాగే భారతదేశంలో "ఘర్ వా పస్" పథకం క్రింద మొట్టమొదటి టెక్స్టైల్ పవర్ లూమ్ క్లస్టర్ వరంగల్ మడికొండలోనే ప్రారంభించారు. ఈ సంవత్సర కాలంలోనైనా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు వీరిని ఆదుకో వాలని వారు 'ఘర్ వా పస్' క్రింద మన ప్రభుత్వాన్ని రాష్ట్రాన్ని నమ్ముకొనివున్నారు. ఈ ప్రాజెక్టు రూ. 8 కోట్ల లో 2 కోట్లతో ఎంటర్ప్రైజెస్ లో పెట్టుబడి పెట్టుకుని, సుమారు 60 నుంచి 70 యూనిట్లలో 2 వేల నుంచి 3 వేల మంది మాత్రమే పనిచేస్తు న్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సం. లో కక్షపూరిత ధోరణితో టెక్స్టైల్ అభివృద్ధి కోసం పట్టించుకున్న పాపాన పోలే దని, ఇప్పుడైనా మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సీఎం, మంత్రులు ప్రత్యేక దృష్టి సారించి వారికి తగు న్యాయం చేయా లని ఎమ్మెల్యే నాగరాజు అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని కోరారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- బొమ్మరవేణి తిరుమల తిరుపతి



**రామడుగు, మార్చి 22:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్ అన్నారు. రామడుగు మండల కేంద్రంలోని జామా మసీదులో శనివారం వారు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు అందించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, దేశరాజ్ పల్లి మాజీ సర్పంచ్ కోల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆసిఫ్, సీనియర్ నాయకులు యునూస్, నీలం లక్ష్మణ్, జబ్బార్, సలావుద్దీన్ అబ్దుల్ మజీద్, వసీం ముస్లిం మత పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ కలెక్టరేట్‌లో ఎర్త్ అవర్

**హనుమకొండ, మార్చి 22:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు ఎర్త్ అవర్ ను పాటించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాలు, ప్రభుత్వ ఆఫీసులు రాత్రి 08:30 నుండి 9:30 గంటల వరకు ఎర్త్ అవర్ ను పాటిస్తూ విద్యుత్తు లైట్లను, ఫ్యాన్లను నిలిపివేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలలో ఎర్త్ అవర్ ను ఒక గంట పాటు పాటించినట్లు అధికారులు పేర్కొన్నారు.





# నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి

**• దేశీయంగా రైతులను ప్రోత్సహించాలి**

**న్యూఢిల్లీ,మార్చి22:** మన అసవరాలు తీరేలా, మనకు ఆహారాన్ని సమకూర్చేలా దేశీయ వ్యవసాయ విధానంలో మార్పులు రావాలి. వాణిజ్య పంటలను సాగు చేసే రైతులను భారీగా ప్రోత్సహించాలి. వాణిజ్య పంటల సాగుద్వారా లభించిన ఆదాయాన్ని ఆ కుటుంబాలకు చెందేలా చేస్తే వారికి పంటల సాగుపై ఆసక్తితో పాటు ఆదాయం కూడా వస్తుంది. ప్రధానంగా వంటనూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు పెంచాలి. ఇందులో నువ్వులు, వేరుశనగ, కొబ్బరి, కుసుమలు, పొద్దుతిరుగుడు ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు ఇస్తే..రైతులు కూడా లాభపడతారు. దేశీయంగా వంటనూనెల ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే విదేశాల నుంచి నూనెల దిగుమతి చేసుకోవాల్సన ఖర్మ ఉండదదు. ఇంధనం, వంటనూనెలపై మనం విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా ఉత్పత్తి చేసుకునే అవకాశాలను పాలకులు పరిశీలించడం లేదు. కనీసం వంటనూనెలకు అసవరమైన వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమలను పండించి దేశానికి అసవరమైన ఉత్పత్తులు స్వయం సమృద్ధి సాధించాలన్న సంకల్పం పాలకుల్లో కనిపించడం లేదు. అసలు ఇలాంటి ఆలోచన పాలకుల్లో ఉన్నట్లుగా కూడా గోచరించడం లేదు. ఈ క్రమంలో మనం విదేశాలపై ఆధారపడడం, విపరీతంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయడం జరుగుతోంది. దీంతో మన సంపాదన అంతా విదేశాలకు తగులబెట్టాల్సి వస్తోంది. వాణిజ్య పంటల సాగు ఇప్పటి వరకు రైతులకు ఆర్థికంగా పెద్దగా దోహదం చేయడం లేదు. ప్రధానంగా వంటనూనెలను దేశీయంగా తయారు చేసుకోవాలి. అలాగే వంటనూనెల ఉత్పత్తికి అసవరమైన నూనెగింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానంపై ఓ గట్టి నిర్ణయం తీసుకుని మనం వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. దీంతో అటు రైతులకు కూడా మేలు జరుగుతుంది. చౌడు నేలలను ప్రత్యామ్నాయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు. ప్రత్యామ్నాయ పంటలు మనకు మరింత ప్రయోజనకరంగా ఉండేలా పాలకులు ఆలోచనలుచేయాలి. ఆహార పదార్థాలను నిల్వ చేసుకోవడంలో భాగంగా మనకున్న సారవంతమైన నేలలను, నదీజలాలను ఉపయోగించి మన పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాలి.వరి, గోధుమ పంటల సాగు ఎండుగడ్డిని సమకూరుస్తుంది. ఇదే పశువులకు ముఖ్య ఆహారం. దీనివల్ల పాల ఉత్పత్తి పెరిగి బాలలకు పోషకాహారం సమృద్ధిగా లభించేందుకు దోహదం జరుగుతోంది. పాడిని, మాంసం కోసం కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకాన్ని కూడా పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.

# ఇంధన విధానంపై సమీక్షించాలి !




కరోనా తరవాత సొంత వాహనాల వాడుకం పెరిగింది. బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడంతో పాటు, వాహనం అన్నది వ్యక్తిగత అవసరంగా మారడంతో ఇప్పుడు ప్రతి ఒక్కరూ టూవీలర్, ఫోర్ వీలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఉన్నంతలో తమ ఖర్చులను తగ్గించి ఇందుకు సాహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి వారిపై వాహన, పెట్రో,డీజిల్ ఖర్చులు అదనం అవుతున్నాయి. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ ధరలు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నాయి. నిజానికి ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కొనుక్కోవాలనుకునే వారికి, కట్టుకునే వారికి అనుగుణంగా రుణాలు ఇచ్చేలా నిబంధనలు సడలించాలి. వాహనాలు, ఇంటి రుణాలపై వడ్డీలు, రిజిస్ట్రేషన్లు తగ్గించాలి. ఇది ఓరకంగా ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. అలాగే పెట్రో,డీజిల్ ధరలు కూఅ అందుబాటులోకి రావాలి. పెట్రో ధరలకే ఇవి వాహనాలు అందుబాటులోకి వస్ఆయిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలు కొంత ఉత్సాహాన్ని ఇచ్చేదే. అయితే దేశీయంగా ఇందన రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్ పవర్ పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యుత్ ఖర్చులు, ఇంధన ఖర్చులు తగ్గుతాయి. బయోడీజిల్ ఉత్పత్తికి అవసరమైన కానుగ చెట్ల పెంపకం అంటూ దివంతగ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్న సమయంలో హడావిడి జరిగింది. కానుగ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. అయితే ఆ తరవాత ఏమయ్యిందో ఏమో గానీ దీని ఊసేలేకుండా పోయింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి పరిశోధనలు ఏ మేరకు జరుగుతున్నాయో కానీ.. ఇంధన వనరుల కోసం మనం విదేశాలపై ఆధారపడుతున్నాం. లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది. ఆ చెరుకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటును పరిశీలించాలి. ఆహారోత్పత్తికి భంగం వాటిల్ల కుండా.. బయోడీజిల్ ఉత్పత్తికి నిరుపయెగంగా ఉన్న భూముల ను వినియోగిస్తే ఫలితం ఉంటంది. బయోడీజిల్ ఉత్పత్తికి చెరుకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది.ఇకపోతే చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వరి, గోధుమ పంటల సాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది. దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించు కోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజ నాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయంలో మనం పలురకాల ప్రత్యమ్నాయాలను ఆలోచనచేయాలి. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. దీంతో పర్యావరణం కూడా పరిరక్షించుకోగలం. మన అవసరాల మేరకు...మనకున్న భూమిని,నీటిని ఉపయోగించు కుని ఉత్పత్తులు పెంచుకోకుంటే భవిష్యత్‌లో ఇంతకన్నా దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు. బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసర మవుతుందన్న వాదనా ఉంది. ఒక హెక్టారు భూమిలో చెరకుసాగుకు, గోధుమసాగు కంటే 20రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జలవనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏయేటి కాయేడు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడు కుంటే భూగర్భ జలమట్టం మరింతగా పడిపోతుందన్న వాదనా ఉంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం అవసరమన్న ఆలోచనచేయడం లేదు. ఇక తాజా పరిస్థితులను పరిశీలిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. తాజాగా పెరిగిన ధరల తీరు చూస్తుంటే ఈ ధరల మోత ఇక ముందు కూడా ఆగదని స్పష్టం అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో దేశంలోని పాలకులు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలి. మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు. చెరుకు నుంచి, సారహీన నేలల్లో పెరిగే జట్రోఫా మొక్కల విత్తనాల నుంచి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసుకోవచ్చని కూడా అంటున్నారు. సారహీన అంటే చౌడు నేలలను ఉపయోగించు కోవడం ద్వారా జీవ ఇంధనాల ఉత్పత్తిని ఇతోధికంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. అలాగే సోలార్ పవర్‌పై మరింత విస్తృతంగా పరిశోధనలు జరగగాలి. విద్యుత్ ఉత్పత్తిని పెంచుకుని, వాహనాలకు విద్యుత్ వాడకాన్ని ఉపయోగించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. దేశ శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే బయోడీజిల్ మొదలైన జీవ ఇంధనాలను ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన పరిశోధనలు జరగాలి. దీని ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి.

# పెరుగుతున్న విద్యుత్ వాడకం



## వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం

**హైదరాబాద్,మార్చి22:** వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. మున్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం భారీగా అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అలాగే విద్యుత్ నష్టాలను తగ్గించడం కోసం నాణ్యత కలిగిన మీటర్ల ఏర్పాటు, అధిక సామర్థ్యం ఉన్న కండక్టర్లు మార్చడం వంటివి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి విద్యుత్ వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 10 శాతం వృద్ధిరేటు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

# జవాబుదారీతనం లేని ఎయిర్ ఇండియా

**విమానాల ఆలస్యంపై సుప్రియా సూలే అసహనం**



**ముంబై,మార్చి22:** ఎయిర్ ఇండియా విమానంపై ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అసహనం వ్యక్తంచేశారు. తాను ప్రయాణిం చాల్సిన విమానం కోసం గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖను కోరారు. ఈమేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. మేము ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాం. అయినప్పటికీ విమానాలు సమయానికి చేరుకోవు. దీని కారణంగా పిల్లలు, వృద్ధులతో సహా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. నేను ఎయిర్‌ఇండియా సంస్థకు చెందిన విమానంలో ప్రయాణించా. దీనికోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే ఇలాంటి ఆలస్యాలు ఆమోదయోగ్యం కావు. విమానయాన సంస్థలకు కఠినమైన నిబంధనలు విధించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ఈసందర్భంగా కోరుతున్నా. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి' అని ఆమె రాసుకొచ్చారు. ఇక, ఈ పోస్టుపై ఎయిర్ ఇండియా సంస్థ స్పందించింది. తమ చేతుల్లో లేని పలు సమస్యల వల్ల విమానాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపింది. మీరు ప్రయాణించే విమానానికి అలాంటి సమస్యే ఎదురైనట్లు వెల్లడించింది. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఎక్స్ వేదికగా పేర్కొంది.

# మంచినే ఆలోచించాలి ..ఆచరించాలి! ( ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,మార్చి22:** మిడత ఓ అల్పప్రాణి. శక్తికి తగిన పని మాత్రమే చేయాలన్నదానికి అది సంకేతం. ఆశకు ప్రలోభాలకు లొంగి, భ్రమపడి మనిషి తలకు మించిన భారాన్ని మోయకూడదు. తుమ్మెద- సారాన్ని గ్రహిస్తుంది. అదే కోవలో, మనిషి తన శ్రవణేంద్రియాలతో మంచినే వినాలి. కర్మేంద్రియాలతో సత్కర్మాచరణ చేయాలి. ఏనుగును పట్టేందుకు గొయ్యి తీసి, పైన పచ్చని ఆకులు, కొమ్మలు పరుస్తారు. ఆశతో కూడిన కోర్కెలతో ఏనుగు అటుగా వెళ్ళి గోతిలో పడిపోతుంది. కోరికలు అదుపులో లేకుంటే మనిషి పరిస్థితీ అంతే! తేనెటీగ నిరంతర శ్రమకు నిదర్శనం. కష్టపడి తేనెను సేకరించి, దాచిపెడుతుంది. తిరిగి శ్రమిస్తూనే ఉంటుంది. ప్రతిబంధకాల దురైనా, సాధకుడు తన ప్రయత్నాన్ని పట్టుదలగా కొనసాగిం చాలన్న సత్యాన్ని అది చెబుతుంది. లేడిది విశ్లేషణా శక్తి. తాబేలు ఇంద్రియ నిగ్రహాన్ని సూచిస్తుంది. ముంగిస- దొరికినదే పెన్నిధిగా భావిస్తుంది. ఇవన్నీ మనిషి గ్రహించాల్సిన సూత్రాలు. సాలీడు లాలాజలంతో గూడు అల్లుకొంటుంది. దానిలో



చిక్కువడదు. అలాగే మనిషి బంధాలు, మమకారాలు, నేను-నాది అనే ఊబిలో చిక్కుకోరాదు. ఆత్మరక్షణా కవచాన్ని సృష్టించుకోవాలి. పరమాత్మ తత్వాన్ని అర్థం చేసుకోవాలి.నూరేళ్ళ జీవితం- భగవానుడిచ్చిన వరం. మనిషి చుట్టూ ఉన్న ప్రపంచం ఆనందంగా ఉండాలి. అందుకు అతడు సత్యశోధకుడు కావాలి. జీవరాశుల్ని గురువులుగా భావించే తీరుతో, మరింత జ్ఞాన సంపన్నుడు కావాలి



# ముంబయిని ట్రోల్ చేసిన ఆర్సీబీ

ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు రాయల్ ఛాలెంజర్స్? బెంగళూరు వివాదానికి తెర తీసింది. ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు జరిగిన తీరును ఎగతాళి చేస్తున్నట్లుగా ఉన్న ఆర్సీబీ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్సీబీకి చెందిన 'మిస్టర్ నాగ్స్' ఆర్సీబీ కొత్త కెప్టెన్ రజత్ పటిదార్?తో ముచ్చటిస్తున్న సందర్భంలో ముంబయి ఇండియన్స్‌ను ట్రోల్ చేశాడు. ఇంతకీ అతడు ఏమన్నాడంటే? 'పటీదార్ మొత్తానికి నువ్వు కెప్టెన్ అయ్యావు. ఆర్సీబీ గత కెప్టెన్లు నీ ఎంపికకు మద్దతు ఇచ్చారు. విరాట్, డుప్లెసిస్ నీకు శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఐపీఎల్?లో మిగతా జట్ల కెప్టెన్సీ మార్పు కూడా ఇలాగే జరిగిందని నువ్వు అనుకుంటున్నావా?' అని అడిగాడు. దానికి పటీదార్ కాంట్రవర్సీలకు ఛాన్స్ ఇవ్వకుండా 'నన్ను మన్నించండి. నాకు ఆ విషయాలేమీ తెలియవు' అని తెలివిగా చెప్పి తప్పించుకున్నాడు. దీనికి 'రజత్ నీకు నిజంగా తెలియదా? అయితే ఎందుకు నవ్వుతున్నావు? అంటే నీ ఉద్దేశం అనే కదా!' (ముంబయు ఇండియన్స్‌కు తెలియదు అనే అర్థంలో) అని మిస్టర్ నాగ్ అన్నాడు. పటీదార్- నాగ్స్?కు మధ్య జరిగిన ఈ చిట్?చాట్? సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే గతేడాది హార్దిక్ పాండ్యను ముంబయి తిరిగి జట్టులోకి తీసుకుంది. రోహిత్ శర్మ స్థానంలో పాండ్యను మేనేజ్?మెంట్ కెప్టెన్‌గా నియమించింది. ఈ నిర్ణయాన్ని రోహిత్ అభిమానులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో హార్దిక్- రోహిత్ మధ్య విభేదాలు తలెత్తాయని, ఇది డ్రెస్సింగ్ రూమ్‌లో ఉద్రిక్తతలకు దారి తీసిందనే ప్రచారం జరిగింది. ఇక హార్దిక్ ఆ సీజన్?లో ఫ్యాన్స్?కు టార్గెట్? అయ్యాడు. అతడిని తీవ్రంగా ట్రోల్ చేశారు.

# బుమ్రాపై బెన్ డకెట్ వివాదాస్పద వ్యాఖ్యలు

- నెటిజన్ల నుంచి గట్టినగా తగిలిన సెగ
- ట్విట్టర్ అకౌంట్ డీ యాక్టివేట్ చేసిన బెన్ డకెట్



భారత్ లెజెండరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపై నోరుపారేసుకున్న ఇంగ్లాండ్ క్రికెటర్ బెన్ డకెట్‌కి నెటిజన్ల నుంచి సెగ తగిలింది. సోషల్ మీడియాలో అతడిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడం వల్ల దెబ్బకు తన ఎక్స్? (గతంలో ట్విట్టర్) అకౌంట్ డీ యాక్టివేట్ చేసేశాడు. 2025 ఐపీఎల్ ముగిసిన వెంటనే టెస్టు సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్‌కి భారత్ వెళ్లనుంది. ఈ టెస్టు సిరీస్‌కి సంబంధించి బుమ్రా గురించి డకెట్ చేసిన వ్యాఖ్యల వల్ల వివాదం మొదలైంది. డకెట్ 'మెయిల్ స్పోర్ట్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో బుమ్రా బౌలింగ్‌ని ఎదుర్కోవడం గురించి చాలా కాన్ఫిడెంట్‌గా మాట్లాడాడు. 'నేను ఇంతకు ముందు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో అతడిని ఎదుర్కొన్నాను. బుమ్రా నాకు ఎలా బౌలింగ్ చేయబోతున్నాడో నాకు తెలుసు. ఇంకో మంచి విషయం ఏంటంటే అతడికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయో కూడా నాకు తెలుసు. నన్ను ఆశ్చర్యపరిచేలా ఏమీ చేయలేడు' అని అన్నాడు. అలానే మ్యాచ్ ప్రారంభంలో బుమ్రా కంటే మరో పేసర్ మహ్మద్ షమీని ఎదుర్కోవడం కష్టంగా ఉంటుందని డకెట్ అంగీకరించాడు. ఆ ఓపెనింగ్ స్పెల్‌ను దాటగలిగితే, భారీ పరుగులు సాధిస్తానని అన్నాడు. డకెట్ భారత జట్టు గురించి కూడా మాట్లాడాడు. 'భారతదేశం స్వదేశంలో కంటే విదేశాల్లో చాలా భిన్నంగా ఉంటుంది. ఇది మనం ఓడించాల్సిన జట్టు. మనం ఓడించగల జట్టు అని నేను భావిస్తున్నాను. ఇది మంచి సిరీస్ అవుతుంది' అని చెప్పాడు. డకెట్ మాటలు చాలా మంది క్రికెట్ అభిమానులకు నచ్చలేదు. డకెట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్?లో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నెగెటివ్ కామెంట్‌లు వెల్లువెత్తాయి. డకెట్ తనను తాను సమర్థించుకోవడానికి ప్రయత్నించాడు. 'నేను బుమ్రా బౌలింగ్‌లో పరుగులు చేస్తానని ఎప్పుడూ చెప్పలేదు. ఊహాగానాలకు ముందు ఆర్టికల్ చదవండి' క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. కానీ సోషల్ మీడియాలో కామెంట్లు ఆగలేదు. చివరికి అతడు తన అకౌంట్‌ని డీయాక్టివేట్ చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా వెన్నుకి గాయమైంది. దీంతో ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. అలానే 2025 %ఖూా% ప్రారంభంలో కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని సమాచారం. బీసీసీఐ వైద్య బృందం గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే బుమ్రా ముంబయి ఇండియన్స్ జట్టులో చేరగలడు.



# అట్టహాసంగా ఐపీఎల్ వేడుకలు

- అదిరిపోయే ఆరంభం
- ఘనంగా ప్రారంభమైన ఐపీఎల్ 2025 సీజన్
- వేడుకలను ప్రారంభించిన షారుఖ్ ఖాన్
- పాటలతో అలరించిన శ్రేయా ఘోషల్

అదిరిపోయే ఆరంభ వేడుకల మధ్య ఐపీఎల్ 2025 సీజన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ఆరంభ వేడుకలను బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ ప్రారంభించగా.. ప్రఖ్యాత సింగర్ శ్రేయా ఘోషల్ తన మధురమైన పాటలతో అలరించారు. ఆమి ఝే తోమర్ పాటతో మొదలు పెట్టిన శ్రేయా.. మా తుఝే సలాం సాంగ్‌తో తన ప్రదర్శనను ముగించారు. తన ప్రత్యేకమైన పాటను 10 ఫ్రాంచైజీలకు అంకితమిచ్చారు. అయితే ఆడియో క్వాలిటీ సరిగ్గా లేదని స్టేడియంలోని చాలా మంది అభిమానులు ఫిర్యాదు చేశారు. అనంతరం దిశా పటానీ తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. పలు హిందీ సాంగ్స్‌కు దిశా పటానీ చిందేసింది. ఆ తర్వాత ప్రముఖ ర్యాపర్ కరణ్ ఆజ్లా తన గాత్రంతో అభిమానులను అలరించాడు. అనంతరం షారూఖ్ ఖాన్ ఈ వేడుకలకు హోస్ట్‌గా వ్యవహరించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానించాడు. 18 సీజన్లుగా ఆడుతూ అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆటగాడిగా అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీతో సరదాగా మాట్లాడిన షారూఖ్ ఖాన్.. అనంతరం కేకేఆర్ సెన్సేషన్ రింకూ సింగ్‌ను కూడా స్టేజీపైకి ఆహ్వానించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి గోల్డెన్ జనరేషన్ ఆటగాళ్లకు కుర్రాళ్లు పోటీ ఇస్తారా? అని రింకూ సింగ్‌ను ప్రశ్నించగా.. తాను కూడా ఆ జనరేషన్ ఆటగాడినేని, వాళ్లు ఓల్డ్ జనరేషన్ కాదని బదులిచ్చాడు. అనంతరం రింకూ సింగ్‌తో కలిసి షారూఖ్ ఖాన్ డ్యాన్స్ చేయగా.. విరాట్ కోహ్లీ పడి పడి నవ్వుకున్నాడు. ఆ తర్వాత కోహ్లీ కూడా షారూఖ్‌తో కలిసి డ్యాన్స్ చేశాడు.అనంతరం బీసీసీఐ పెద్దలతో పాటు ఆరంభ వేడుకల్లో పాల్గొన్న సెలెబ్రిటీలను స్టేజీపైకి షారుఖ్ ఖాన్ ఆహ్వానించగా.. కేకేఆర్, ఆర్సీబీ కెప్టెన్లు అజింక్యా రహానే, రజత్ పటీదార్‌లు ట్రోఫీని స్టేజిపైకి తీసుకొచ్చారు. బీసీసీఐ పెద్దలంతా కలిసి భారీ కేకును కట్ చేసి ఐపీఎల్ 2025 సీజన్‌ను ప్రారంభించారు. జాతీయ గీతంతో ఆరంభ వేడుకలను ముగించారు.



# బస్సు వెనుక పరిగెత్తిన రహానే



కోల్‌కతా నైట్ రైడర్స్, రజత్ పాటిదార్ కెప్టెన్సీలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ తో నేటి నుంచి ఐపీఎల్ ప్రారంభం కానుంది. దీనికి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) కెప్టెన్ అజింక్య రహానె వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అజింక్య రహానే విషయంలో ఏదో జరుగుతోంది.. తను చేతిలో బ్యాట్ పట్టుకుని బస్ వెనుక పరిగెడుతూ కనిపించాడు. అజింక్య రహానె వీడియో చూసిన తర్వాత తప్పకుండా నవ్వు ఆపుకోలేరు. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ చేతిలో బ్యాట్ పట్టుకుని జట్టు బస్సు వెనుక పరిగెత్తాల్సి వచ్చింది. ఈడెన్ గార్డెన్స్‌లో ప్రాక్టీస్ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాళ్లు హోటల్‌కు తిరిగి రావాల్సిన సమయం ఆసన్నమైంది. జట్టు బస్సు దాని కెప్టెన్ అజింక్య రహానె లేకుండా బయలుదేరడం ప్రారంభించింది. దీని తరువాత అజింక్య రహానే చేతిలో బ్యాట్‌తో పరిగెడుతూ కనిపిస్తాడు. అయితే, అజింక్య రహానె వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన తర్వాత, అభిమానులు తమ నవ్వును ఆపుకోలేకపోతున్నారు. ఈ వీడియో చూసిన తర్వాత నెటిజన్ల కామెంట్లతో కామెంట్ బాక్స్ నిండిపోయింది. ఐపీఎల్ సీజన్ తొలి మ్యాచ్ ఈరోజు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సిబి) మధ్య జరుగుతుంది. రెండు జట్లు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనున్నాయి. గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ గెలిచింది. అందువల్ల, ఈసారి అజింక్య రహానె కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్‌గా ఆడుతుంది. గత సీజన్‌లో శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఛాంపియన్‌గా నిలిచింది. అయితే, ఈసారి కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఛాంపియన్‌గా మార్చే బాధ్యత అజింక్య రహానెపై ఉంటుంది.

# కోహ్లీకి సవాల్ విసిరిన వరుణ్ చక్రవర్తి!

కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఐపీఎల్ 2025 సీజన్ గ్రాండ్ గా ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్ లో అందరి దృష్టి ఆర్సీబీ స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, కేకేఆర్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి పైనే ఎక్కువగా ఉంది. ఈ క్రమంలోనే కోహ్లీపై వరుణ్ చక్రవర్తి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. ఆర్సీబీతో మ్యాచ్ కోసం తాను హోం వర్క్ పూర్తి చేసినట్లు తెలిపాడు. "విరాట్ కోహ్లీపై ఆడటం కచ్చితంగా ఎక్సైటింగ్ గానే ఉంటుంది. సవాల్ గా ఉంటుంది. అతడు నా బౌలింగ్ లో అద్భుతంగా ఆడాడు. అలానే నేను కూడా మంచి ప్రదర్శనే చేశాను. ఏ స్థాయి క్రికెట్ అయినా ప్రత్యర్థి జట్టును తక్కువ అంచనా వేయకూడదు. ఐపీఎల్ లోనూ ప్రతీ టీమ్ అంతే. ఒక దాని మించి ఇంకొకటి ఉంటుంది. ఆర్సీబీకి మంచి నాణ్యమైన జట్టు ఉంటుంది. అయినప్పటికీ ఆ జట్టును ఎదుర్కొనేందుకు చేయాల్సిన హోం వర్క్ పూర్తి చేశాం. నేను కూడా నా వ్యూహాలను రచించాను. హోం వర్క్ ను పూర్తి చేశాను. గత సీజన్‌లో ఎలా ఆడానో.. ఇప్పుడు కూడా అలానే ఆడుతాను. కాకపోతే కాస్త కొత్తగా ప్రయత్నిస్తాను. పరిస్థితికి తగ్గట్టుగా బౌలింగ్ చేస్తుంటాను. " అని చెప్పుకొచ్చాడు. కాగా, వరుణ్ బౌలింగ్‌లో 39 బంతులు ఎదుర్కొన్న కోహ్లీ 40 పరుగులు చేశాడు. అతడి బౌలింగ్‌లో విరాట్ ఒకసారి మాత్రమే ఔట్ అయ్యాడు. ఇకపోతే ఓపెనింగ్ మ్యాచ్ కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ.. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుంది.

# మహీరా ప్రేమలో మహ్మద్ సిరాజ్..

**- ఎటువంటి రిలేషన్ లేదన్న సిరాజ్**

క్రికెట్ అభిమానులకు మహ్మద్ సిరాజ్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ యంగ్ క్రికెటర్ తెలుగు ప్రజల్లోనూ పాపులర్. హైదరాబాదీ యువకుడు కావడంతో ఈ టీం ఇండియా క్రికెటర్ మీద మనోళ్లు ఇంకాస్త ఎక్కువ అభిమానం చూపిస్తారు. ఇతను ఓ హిందీ అమ్మాయితో డేటింగ్ చేస్తున్నాడని పుకార్లు వచ్చాయి. సదరు రూమర్లను సిరాజ్ ఖండించారు. అసలు ఎవరు ఆ మహీరా శర్మ? ఆమె బ్యాగ్రౌండ్ ఏంటి? మహీరా శర్మ తో తనకు ఎటువంటి రిలేషన్ లేదని మహ్మద్ సిరాజ్ స్పష్టం చేశారు. అసలు వీళ్లిద్దరి మధ్య ప్రేమ ఉందనే పుకారు ఎప్పుడు మొదలైందో తెలుసా? రెండు సంవత్సరాల క్రితం! ఇన్‌స్టాగ్రామ్‌లో మహీరా శర్మ పోస్ట్ చేసిన ఒక ఫోటోను 2023లో మహ్మద్ సిరాజ్ లైక్ చేశారు. అప్పట్నుంచి ఇద్దరి మధ్య ప్రేమ ఉందని, డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం మొదలైంది. ఒకానొక సమయంలో మహీరా తల్లి ఆ వార్తలను ఖండించారు కూడా! అయినా ఆ ప్రచారం ఆగలేదు. అయితే ఇప్పుడు మహ్మద్ సిరాజ్ ఆ వార్తలను ఖండించారు. ముంబైలో మార్చి 20న ఒక అవార్డు వేడుకకు మహీరా శర్మ హాజరు కాగా... ఐపీఎల్ గురించి ఫోటోగ్రాఫర్లు టీజ్ చేశారు. మీకు ఇష్టమైన టీమ్ ఏది? అంటూ కాసేపు ఆట పట్టించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహ్మద్ సిరాజ్ దృష్టి వరకు వచ్చింది. దాంతో పాపారాజీ ఫోటోగ్రాఫర్లకు తనకు సంబందించిన క్వశ్చన్స్ అడగవద్దని రిక్వెస్ట్ చేశారు. తమ మధ్య రిలేషన్షిప్ ఉందనేది పూర్తిగా నిరాధారమైన వార్త అని, అందులో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మహ్మద్ సిరాజ్ గాళ్ ఫ్రెండ్ అంటూ ప్రచారంలో ఉన్న మహీరా శర్మ ఎవరో తెలుసా? ఆమెది జమ్మూ అండ్ కశ్మీర్. నవంబర్ 25, 1997లో జన్మించింది. ఉన్నత చదువుల కోసం ముంబై షిఫ్ట్ అయ్యింది. బిగ్ బాస్ సీజన్ 13లో పార్టిసిపేట్ చేయడం ద్వారా మహీరా శర్మ పాపులర్ అయ్యింది. ఆ షో తర్వాత ఆమె సపరేట్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. అంతకు ముందు ఆవిడ కొన్ని టీవీ సీరియల్స్ చేసింది. హిందీ, పంజాబీ మ్యూజిక్ ఆల్బమ్స్ / సాంగ్స్ కూడా చేసింది. 'బిగ్ బాస్ 13' కంటే ముందు 'యారోం కా తషాన్', 'ఎం టీవీ డేట్ టు రిమెంబర్', 'తారక్ మెహతా కా ఓల్టా ఛష్మా'లో నటించింది. ఓ హిందీ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎవరెవరితోనో ప్రేమలో ఉన్నట్టు ఫ్యాన్స్ లింక్ చేస్తారని మహీరా శర్మ కామెంట్ చేసింది.





# మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్ : నిధి అగర్వాల్



సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

# నిహారిక పాదాలకు ఏమైంది..?






## • నిహారిక పోస్ట్ చూసిన నెటిజన్ల ప్రశ్నలు

దాదాపు డజను మంది హీరోలున్న మెగా కాంపౌండ్ నుంచి సోలో హీరోయిన్‌గా వచ్చిన అందాల ముద్దుగుమ్మ నిహారిక. యాంకర్‌గా పరిచయమై ఆ తర్వాత హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులని పలకరించింది. ఒక మనసు చిత్రంతో హీరోయిన్‌గా మారిన నిహారిక ఆ తర్వాత పలు సినిమాలు చేయగా, ఏ ఒక్క సినిమా కూడా మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో నిహారిక హీరోయిన్ గా కాకుండా నిర్మాణ రంగం వైపు వేసి సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా నిలిచారు. మంచి కంటెంట్‌తో , తక్కువ బడ్జెట్‌తో సినిమాలు చేస్తూ హిట్లు కొడుతూ విమర్శల ప్రశంసలు దక్కించుకుంటుంది. నిహారిక ముద్దపప్పు అవకాయ్, నాన్న కూచి, మ్యాడ్ హౌస్ , ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, హాలో వరల్డ్, బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్‌లు నిర్మించి మంచి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది కమిటీ కుర్రోళ్లు అనే సినిమాను నిర్మించారు. రూ. 10 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ. 25 కోట్లు రాబట్టి తొలి ప్రయత్నంలోనే నిహారిక నిర్మాతగా మంచి సక్సెస్ దక్కేలా చేసింది. ఇక ప్రస్తుతం వాట్ ది ఫిష్ అనే సినిమాను నిర్మిస్తున్నారు నిహారిక కొణిదెల. ఇక ఈ అమ్మడు నిర్మాతగా రాణిస్తూనే హీరోయిన్‌గాను మంచి హిట్ కోసం ప్రయత్నిస్తుంది. మలయాళ మూవీ మద్రాస్ కారన్‌లో నిహారిక హీరోయిన్‌గా నటించగా, ఈ చిత్రానికి వాలి మోహన్ దాస్ దర్శకత్వం వహించారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్న నిహారిక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తనకి సంబంధించిన విషయాలని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో రిజల్ట్ ఆఫ్ గ్రేస్ క్లాస్..థ్యాంక్యూ అంటూ శరన్ జిత్ కౌర్‌ని ట్యాగ్ చేసింది. అలానే తన కాళ్లపై మచ్చలతో ఉన్న పిక్ కూడా షేర్ చేసింది. అంటే నాట్యం నేర్చుకునే క్రమంలో నిహారిక గజ్జలు కట్టుకోవడం వలన తన పాదాలు ఇలా అయినట్టు నిహారిక తన పోస్ట్ ద్వారా వెల్లడించినట్టు అర్థమవుతుంది. ఈ పిక్ చూసిన నెటిజన్స్ జాగ్రత్త, టేక్ కేర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

# బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసిన మెట్రో...

## • ప్రభుత్వాన్ని నిలదీసిన అనన్య నాగళ్ల

బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విషయంలో సీరియస్ అయిన తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్న విషయం తెలిసిందే. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ (హైదరాబాద్ మెట్రో) బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకోచ్చింది. మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ.1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను. తర్వాత వాళ్లు ఇచ్చిన డబ్బును కూడా వెనక్కి ఇచ్చేశాను అంటూ అనన్య చెప్పుకోచ్చింది.






# సమంత ఓటీటీలకే పరిమితమా..?

సోషల్ మీడియాలో నాన్ స్టాప్‌గా ట్రెండ్ అవుతోంది సమంత పేరు. ఇంత సడన్‌గా ఇప్పుడు ట్రెండింగ్‌లో ఎందుకున్నట్టు అని ఆరా తీస్తే ఆసక్తికరమైన విషయాలే బయటపడ్డాయి. అందులోనూ సమంత వారందరికీ థాంక్స్ చెప్పిన విషయాన్ని ఇష్టంగా షేర్ చేస్తున్నారు నెటిజన్లు. ఇంతకీ సామ్ థాంక్స్ ఎందుకు చెప్పినట్టు? చూసేద్దాం పదండి... సిటాడెల్ హనీ బన్నీని పూర్తి చేయడమే నేనందుకున్న పెద్ద అవార్డు అని ఓపెన్ అయ్యారు సామ్. సిటాడెల్ షూట్‌లో ఎన్నో సార్లు స్పృహ తప్పి పడిపోయిన విషయాన్ని మళ్లీ మళ్లీ గుర్తుచేసుకుంటున్నారు సూపర్‌లేటివ్ లేడీ సమంత. సిటాడెల్ సమయంలో తన సహనాన్ని తానే మెచ్చుకున్నట్టు చెప్పారు. మిమ్మల్ని మీరు మెచ్చుకోవడం కాదు మేడమ్... అవార్డులు కూడా మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తున్నాయని అంటున్నారు నెటిజన్లు. ఓటీటీ అవార్డుల వేడుకలో ఉత్తమ నటిగా అవార్డు తీసుకున్నారు సామ్. నామినేషన్లలో చాలా మంది సామ్‌కి ఇష్టమైన నటీమణులున్నారట.. అయినా తనకు అవార్డు రావడం ఆనందంగా ఉందంటున్నారు సామ్. సామ్.. నార్త్ కే పరిమితమవుతారా? ఓటీటీలకే ఫిక్సవుతారా? అంటూ రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. నిర్మాతగానూ ఓ స్టెప్ ముందుకేశారు సామ్. ఆమె ఇలాంటివి ఎన్ని చేసినా రాని హై.. జస్ట్ ఓ సినిమాకు సైన్ చేస్తే తమకు వచ్చేస్తుందన్నది ఫ్యాన్స్ ఫీలింగ్. ఇంతకీ సామ్.. ఫ్యాన్స్ మాటల్ని పట్టించుకుంటున్నట్టేనా...?





# రష్మిక కోసమే స్పెషల్ సాంగ్

నేను గైడ్ చేస్తా.. నేను గైడ్ చేస్తా అంటూ కళ్లముందు సూపర్ సక్సెస్ ఊరిస్తుంటే, ఎవరైనా వద్దంటారా? చూసీ చూడనట్టు ఊరుకుంటారా? నేర్చుకోవడానికి.. ఫాలో కావడానికి నేను రెడీ అంటూ ముందడుగేస్తారా? మిగిలిన వాళ్ల సంగతేమోగానీ... మురుగదాస్ మాత్రం ఈ విషయంలో ఒన్ స్టెప్ ఫార్వర్డ్ ఉన్నట్టే అనిపిస్తోంది. ఇంతకీ ఆయన ఏం చేశారు? అదీ సంగతి. రష్మికలో డ్యాన్సింగ్ టాలెంట్ ఇంత ఉందా? అని ఏ సినిమాకు ఆ సినిమా.. ఏ పాటకు ఆ పాట ఆశ్చర్యపరుస్తూనే ఉన్నాయి. సరిగ్గా దాన్నే అర్థం చేసుకున్నారు మురుగదాస్. ఇప్పుడు తాను చేస్తున్న సికందర్‌లోనూ ఆ విషయాన్నే హైలైట్ చేసేయాలని ఫిక్సయ్యారు. కెమెరా ముందు రష్మిక ఉంటే.. అటూ ఇటూ చూడటం ఎందుకనుకున్నారేమో.. ఆమె మీద సాంగ్స్ గట్టిగానే ప్లాన్ చేశారు. మామూలుగానే బాలీవుడ్‌లో పాటల చిత్రీకరణ గ్రాండ్‌గా ఉంటుంది. అందులోనూ ఇప్పుడు సికందర్ విషయంలో మరింత ప్రెస్టీజియస్‌గానే తీసుకున్నారనే విషయం ఇట్టే అర్థమైపోతోంది. ఈద్ కానుకగా సికందర్‌ని రిలీజ్ చేస్తున్నారు మురుగదాస్. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. రష్మిక ఈ సికందర్‌లో ఎలా కనిపిస్తారో, ఎంత మెస్మరైజ్ చేస్తారో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు నేషనల్ క్రష్ ఫ్యాన్స్.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656